

2లో

సర్వర్ డౌన్

జిల్లాలో మళ్లీ నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ సేవలు..

వేల సంఖ్యలో పెండింగ్‌లో ఫైళ్లు..

శుభముహుర్తాల కోసం ప్రజల అతృత..

రిజిస్ట్రేషన్‌లు ఎప్పుడు మొదలవుతుందో..?

జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలోని రెండు తెలుగు రాష్ట్రాలలో హైందవ సాంప్రదాయం ప్రకారం మంచి రోజులు, అందులో శుభముహుర్తాల కోసం ఎదురుచూసే ప్రజలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలతో పాటు అందులో కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని 15 సబ్ రిజిస్ట్రర్ ఆఫీసులు, తహసిల్దార్ కార్యాలయాలలో గత 5రోజులుగా భూములు, ప్లాట్లు, ఇండ్లు క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా క్రయ విక్రయదారులు లేకపోవడంతో ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. జూన్ నెల 26, 27, 28 తేదిలలో మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సాంకేతిక లోపాల కారణంగా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీనితో ఎలాంట్ స్లాట్ బుకింగ్‌లు, చాలాన్‌ల చెల్లింపు ఈ-కేవైసి వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి.

పెరిగిన విద్యుత్ వాడకం

వర్షాకాలం వచ్చిన తగ్గని వైనం

గృహజ్యోతికి దూరమవుతున్న వినియోగదారులు

వర్షాలు కురవకపోతే మరింత పెరగనున్న విద్యుత్తు వాడకం



2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:: వర్షాకాలం వచ్చినప్పటికీ విద్యుత్తు వినియోగం మాత్రం తగ్గడం లేదు. 15 రోజులుగా అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. ఆ తర్వాత వాతావరణం పొడిగా మారుతుంది. ఎండ రావడం వెంటనే ఉబ్బ ప్రారంభమవుతుంది. దీంతో విద్యుత్తు విని యోగం పెరుగుతుంది. వర్షం కురిసి వెలిసిన తర్వాత ఎండతోపాటు ఉబ్బ రావడంతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కూలర్లు, ఫ్యాన్లు, ఏసీలకు అతుక్కుపోతున్నారు.

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 1, జులై 2026 16 పేజీలు



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ మైనర్ బాలికపై అత్యాచారా నికి ఒడిగట్టిన ఘటన చోటు చేసుకుంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగు చూసిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. కరీంనగర్ మండలం ముగ్దుం పూర్ కు చెందిన మైనర్ బాలిక కాలేజీకి వెళ్తున్న క్రమంలో మాన కొండూరు మండలం జగ్గయ్యపల్లికి చెందిన ఆటో డ్రైవర్ గనుకుంట్ల మురళీ కృష్ణతో పరిచయం ఏర్పడింది. నిందితు డు పలుమార్లు జగ్గయ్యపల్లిలోని అతని ఇంటికి తీసుకెళ్లి పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి లోబరుచు కున్నాడు.



పాక్సో కేసు నమోదు

మైనర్‌పై అత్యాచారం

2లో

ఉద్యోగంలో చేసిన సేవలే

2లో

సిరస్థాయిగా గుర్తింపు

ఎస్పీ అశోక్ కుమార్



2లో

ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణకు ఘన సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రతి ఉద్యోగి తన ఉద్యోగంలో చేసిన సేవలు శిరస్థాయిగా గుర్తింపు ఉంటాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీఎస్పీ వెంకట రమణ ఉద్యోగ విరమణ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వీకేబీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరై వెంకటరమణ ని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

సర్వర్ డౌన్

జిల్లాలో మళ్లీ నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ సేవలు..
వేల సంఖ్యలో పెండింగ్‌లో ఫైళ్లు..
శుభముహూర్తాల కోసం ప్రజల అతృత..
రిజిస్ట్రేషన్‌లు ఎప్పుడు మొదలవుతుందో..?

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలోని రెండు తెలుగు రాష్ట్రాలలో హైందవ సాంప్రదాయం ప్రకారం మంచి రోజులు, అందులో శుభముహూర్తాల కోసం ఎదురుచూసే ప్రజలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాలతో పాటు అందులో కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని 15 సబ్ రిజిస్ట్రర్ ఆఫీసులు, తహసిల్దార్ కార్యాలయాలలో గత 5రోజులుగా భూములు, ప్లాట్లు, ఇండ్లు క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా క్రయవిక్రయదారులు లేకపోవడంతో ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. జూన్ నెల 26, 27, 28 తేదిలలో మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సాంకేతిక లోపాల కారణంగా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీనితో ఎలాంట్ స్లాట్ బుకింగ్‌లు, చాలాన్‌ల చెల్లింపు ఈ-కేవైసి వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దీనితో భూములు, ఇండ్ల బదలాయింపులు ఎక్కడిక్కడ ఆగిపోయాయి. సాంకేతిక పరంగా ప్రధాన సర్వర్‌లు మొర ఇంచడంతో ఈ సమస్య వచ్చి పడింది. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌ల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 143 సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాలలలో మూడు రోజుల పాటు సబ్ రిజిస్ట్రర్‌లు, కార్యలయ సిబ్బంది పెండింగ్ పనులను పూర్తిచేసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా 29వ తేది సోమవారం నుండి అంతర్జాలంలో ఎప్పటి మాధిరిగానే స్లాట్ బుకింగ్‌లు ప్రారంభం కావల్సి ఉంది. సోమవారం అరగంట పాటు ప్రారంభమైన భూ రిజిస్ట్రేషన్‌ల అంతర్జాల సేవలు కొద్దిసేపటికి ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీనితో ఇంతకాలం శుభముహూర్తాల కోసం ఎదురుచూసిన క్రయవిక్రయదా రులు ఎలాంటి స్లాట్ బుకింగ్‌లు లేకపోవడం, ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవ డంతో సోమ, మంగళవారాలలో స్లాట్ బుకింగ్‌ల కోసం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాలకు సాక్షులతో సహా కార్యాలయాలకు వచ్చిన క్రయవిక్రయదా రులు గంటల తరబడి రిజిస్ట్రేషన్ ఆఫీసుల వద్ద పడిగాపులు కాసారు.



ప్రభుత్వ ఆధేశాల మేరకే మూడు రోజులపాటు నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ సేవలు సోమవారం ప్రారంభమైన నిమిషాల వ్యవధిలోనే మళ్లీ సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది రిజిస్ట్రేషన్ ఫైళ్లు పెండింగ్‌లో పడిపోయాయి. గడిచిన మూడు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్‌ల శాఖలో సర్వర్‌లో సాంకేతిక సమస్యలు చోటుచేసుకుని నాలుగు సార్లు ఆగిపోయాయని, క్రయవిక్రయదారులు డ్యాకుమెంట్ రైటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ లోడ్‌ను సాంకేతిక నిపుణులు సరిచేసి సర్వర్‌లను పున:రుద్దరించేందుకు రాష్ట్రస్థాయి సాంకేతిక బృందం ముమ్మరంగా కసరత్తులు చేయాలని మరోమారు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

హుజురాబాద్ సబ్ రిజిస్ట్రర్.. వివరణ..



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా సర్వర్‌లో తలెత్తిన సాంకే తిక కారణాల వల్ల రిజిస్ట్రేషన్‌లు ఆగిపోవడంతో ప్రజలు నిరుత్సా హానికి గురవుతున్నారని, సమస్య పరిష్కారా నికి మార్గమేమిట మని..? ప్రభాతవార్త ప్రశ్నించగా సబ్ రిజిస్ట్రర్ ఇంతియా జొద్దిన్ మాట్లాడుతూ ఈ సాంకేతిక పరమైన సమస్య ఒక హుజురా బాద్, కరీంనగర్ సమస్య కాదని, రాష్ట్ర వ్యాప్తంగా తలెత్తిన సమస్య అని, సోమవారం కొద్దిసేపు సేవలు ప్రారంభమైనప్పటికి ఆ వెంటనే సర్వర్‌లో వచ్చిన సాంకేతిక సమస్య వల్ల స్లాట్ బుకింగ్‌లు లేక రిజిస్ట్రేషన్‌లు ఆగిపోయాయన్నారు. తక్కువ సమయంలోనే నేడో.. రేపో.. సమస్య పరిష్కారం అయి, యధావిదిగా రిజిస్ట్రేషన్ సేవలు కొనసాగుతాయని ప్రజలు ఏ విధమైన ఆందోళనలకు గురికావద్దని సబ్ రిజిస్ట్రర్ ఇంతియా జొద్దిన్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

పెరిగిన విద్యుత్ వాడకం

వర్షాకాలం వచ్చిన తగ్గని వైనం
గృహజ్యోతికి దూరమవుతున్న వినియోగదారులు
వర్షాలు కురవకపోతే మరింత పెరగనున్న విద్యుత్తు వాడకం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: వర్షాకాలం వచ్చినప్పటికీ విద్యుత్తు వినియోగం మాత్రం తగ్గడం లేదు. 15 రోజులుగా అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. ఆ తర్వాత వాతావరణం పొడిగా మారుతుంది. ఎండ రావడం వెంటనే ఉబ్బ ప్రారంభమవుతుంది. దీంతో విద్యుత్తు వినియోగం పెరుగుతుంది. వర్షం కురిసి వెలిసిన తర్వాత ఎండతోపాటు ఉబ్బ రావడంతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కూలర్లు, ఫ్యాన్లు, ఏసీలకు అతుక్కుపోతున్నారు. అంతేకాకుండా విద్యుత్ వినియోగం పెరగడంతో గృహ వినియోగదారులు గృహ జ్యోతి పథకానికి దూరమవుతున్నారు. మార్చి, ఏప్రిల్, మే మసాల్లో తీవ్ర ఎండలతో ఎంతోమంది వినియోగదారులు గృహజ్యోతి పథకానికి దూరమయ్యారు. 200 యూనిట్లు లోపు విద్యుత్తు వినియోగించుకున్న వారికి జీరో బిల్లులు గృహజ్యోతి పథకం కింద వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తీవ్ర ఎండల నేపథ్యంలో ఎంతోమందికి గృహజ్యోతి పథకం వర్తించని పరిస్థితి నెలకొంది. 200 యూనిట్లు పైచిలుకు విద్యుత్తు వాడకంతో వారికి సదరు పథకం వర్తించకుండా పోయింది. ఎండల నేపథ్యంలో విని యోగం పెరగడంతో పథకం వర్తించకుండా పోతుంది. మంగళవారంతో జూన్ నెల కూడా ముగిసింది. అయినప్పటికీ ఆశించిన వర్షాలు కురవకపోవడంతో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎంతోమంది గృహ వినియోగదారులు అధిక విద్యుత్తు వాడకంతో గృహజ్యోతి పథకం వర్తించని పరిస్థితి ఏర్పడింది. ఉబ్బతీ వ్రత ప్రజలను బెంబేలు ఎత్తిస్తుంది. ఇది ఇలా ఉండగా ప్రతి సంవత్సరం గృహ, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెరుగుతున్నాయి. వ్యవసాయ బావులు, విద్యుత్ మోటార్లు కొత్తగా ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో కొత్త కనెక్షన్ల తో పాటు అధిక లోడ్ పడకుండా విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు కూడా ఏర్పాటు చేయక తప్పడం లేదు. ట్రాన్స్ఫార్మర్ల సంఖ్య కూడా పెరుగుతుంది. ఈ క్రమంలో విద్యుత్తు వినియోగం కూడా అధికమవు తుంది. కొత్తగా గృహాలను నిర్మించుకోవడం తో గృహ విద్యుత్తు కనెక్షన్ల సంఖ్య కూడా పెరిగింది. తద్వారా వినియోగం పెరిగింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ బావులు, బోర్ల నిర్మాణం చేపడుతున్న క్రమంలో మరింత విద్యుత్ వినియోగం పెరుగుతుంది. ఆయకట్టు లేని గ్రామాల్లో రైతులు వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి సాగు చేస్తున్నా రు. ఈ క్రమంలో అధికారుల అంచనాకు మించి విద్యుత్ విని యోగం జరగనుంది. వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండి చెరువులు, కుంటలు, బావు లు పొంగి పొర్లితే విద్యుత్ వినియోగం తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. లేని పక్షంలో ఇబ్బందులు తప్పవు.

సిఎస్‌ను కలిసిన కలెక్టర్ రాహుల్ శర్మ...

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీఎస్ ఛాంబర్‌లో ఈ సమావేశం జరిగింది. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత పరిపాలనా పదవిని చేపట్టిన సంజయ్ జాజుకు కలెక్టర్ రాహుల్ శర్మ పుష్పగుచ్ఛం అందించి, హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న పలు కీలక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు మరియు పరిపాలనాపరమైన అంశాలపై సీఎస్‌కు కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రగతికి సంబంధించిన పలు ముఖ్యమైన విషయాలపై ఈ సందర్భంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. జిల్లా యంత్రాంగం అందిస్తున్న సేవలను మరింత వేగవంతం చేయడానికి, ప్రభుత్వ ప్రాధాన్యతలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడానికి నూతన సీఎస్ సంజయ్ జాజు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.



మైనర్‌పై అత్యాచారం

పొక్సో కేసు నమోదు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన చోటు చేసుకుంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగు చూసిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి.కరీంనగర్ మండలం ముగ్దుంపూర్ కు చెందిన మైనర్ బాలిక కాలేజీకి వెళ్తున్న క్రమంలో మానకొండూరు మండలం జగ్గయ్యపల్లికి చెందిన ఆటో డ్రైవర్ గనుకుంట్ల మురళీ కృష్ణతో పరిచయం ఏర్పడింది. నిందితుడు పలుమార్లు జగ్గయ్యపల్లిలోని అతని ఇంటికి తీసుకెళ్లి పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి లోబరుచుకున్నాడు.యువకుడి మాటలు నమ్మి మైనర్ బాలిక చాలా సార్లు అతని ఇంటికి వెళ్లడం జరిగింది. అయితే మురళీ కృష్ణకు అప్పటికే వివాహం అయిన విషయం తెలిసి బాధితురాలి అతన్ని కలవడం మానేసింది. అయితే అతను పలు మార్లు ఫోన్ చేసినప్పుడు బాధితురాలు మాట్లాడినప్పటికీ అతన్ని కలిసేందుకు నిరాకరించింది. దీంతో ఆగ్రహంతో నిందితుడు జూన్ 29 సోమవారం ఉదయం 8.30 గంటల సమయంలో టీసీ కోసం మల్యాల వెల్లేందుకు ముగ్దుంపూర్ స్టేజీ వద్ద బాధితురాలు ఉండటం తెలుసుకున్న నిందితుడు మురళీకృష్ణ బలవంతంగా బైక్ పై ఎక్కించుకుని పెద్దపల్లి జిల్లా నీరుకుళ్ల గ్రామంలోని సమ్మక్క సారలక్క ఆలయం వద్దకు తీసుకెళ్లాడు. ఆమెతో అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడు మద్యాహ్నం 1.30 గంటల సమయంలో సమీపంలోని ఓ చెట్టు సమీపంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెను ఇష్టం వచ్చినట్టుగా కొట్టిన మురళీ కృష్ణ శారీరకంగా తనతో కలవనట్టయితే చంపుతానని బెదిరించాడు.అనంతరం అక్కడే వదిలివెళ్ళడంతో ఇంటికి చేరుకున్న బాలిక కుటుంబసభ్యులకు విషయం తెలిపింది.కుటుంబ సభ్యుల తో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యదు మేరకు నిందితునిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

ఉద్యోగంలో చేసిన సేవలే సిరస్థాయిగా గుర్తింపు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణకు ఘన సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రతి ఉద్యోగి తన ఉద్యోగంలో చేసిన సేవలు శిరస్థాయిగా గుర్తింపు ఉంటాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీఎస్పీ వెంకట రమణ ఉద్యోగ విరమణ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వీకేబీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరై వెంకటరమణ ని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో శ్రీ వెంకటరమణ ఎన్నో సంవత్సరాల పాటు అంకితభా వంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యో గులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది వెంకటరమణ తో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను ప్రశంసించారు. అనంతరం పుష్ప గుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, రవి,లక్ష్మీనారాయణ,వేణు,ఎస్.ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పేరు మార్పు

నాపేరు చౌటపల్లి రఘునాధం ఇనం.312, గొల్లపెల్లి గ్రామం, గొల్లపెల్లి మండలం, జగిత్యాల జిల్లా 505532 , తెలంగాణ, నా పేరు చౌటపెల్లి రఘునందం తండ్రి చౌటపెల్లి నారాయణగా మార్చుకోవడం జరిగినది. గమనించగలరు.

ఘనంగా పౌరహక్కుల దినోత్సవం.....

హాజరైన తహసిల్దార్.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లోని నర్సింహుల పల్లి గ్రామములోని దళిత వాడ లో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన. పౌరహక్కుల దినోత్సవం ఘనంగా జరిగి



ంది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన అగ్రవర్ణాల వారు దళితుల ను దేవాలయాలలో ప్రవేశ నిరాకరణ,కులం పేరుతో దూషించడం,హోటళ్లలో రెండు గ్లాస్ ల పద్ధతి ,కులవివక్షలాంటి వాటిని అడిగి తెలుసుకోగా ,ఎలాంటి వివక్ష చూపలేదని తెలపడముతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ దళితుల పట్ల ఎలాంటి వివక్ష చూపిన కటి న చర్యలుంటాయని వివరించారు. దీనికి మిగతా శాఖల అధికారులు గైర్హాజరయ్యారుఈ కార్యక్రమంలో రెవెన్యూ పరిశీలకుడు సతీష్,గ్రామ దళితులు,మహిళలు పాల్గొన్నారు.

వర్షాకాల విద్యుత్ ప్రమాదాల పై అవగాహన సదస్సు

1912కు ఫిర్యాదు చేయాలన్న డిఈ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్‌లో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు వర్షాకాల ప్రమాదాలపై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ డిఈ (టెక్నికల్, సేఫ్టీ) ఉపేందర్ మాట్లాడుతూ... విద్యుత్ సిబ్బంది విధి నిర్వహణలో తప్పనిసరిగా ఖివన్



మినిట్ సేఫ్టీఖి సూత్రాన్ని పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు.

రైతులు వ్యవసాయ బావుల వద్ద స్వయంగా ఫ్యూజ్‌లు మార్చే ప్రయత్నం చేయవద్దని, సమస్యలు ఉంటే వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. 5 హెచ్.పి నుండి 7.5 హెచ్.పి వరకు అదనపు లోడ్ వాడుతున్న రైతులు తమ లోడ్‌ను క్రమబద్ధీకరించుకోవాలని, మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని కోరారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం లూజ్ వైర్లను సరిచేయడం, దెబ్బతిన్న స్తంభాలను మార్చడం, ట్రాన్స్‌ఫార్మర్ల ప్లింత్‌ల ఎత్తు పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో అంతరాయం లేని విద్యుత్ అందించడమే టీజీఎన్‌పీడీసీఎల్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి కృషి

మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

మున్సిపల్ సాధారణ సమావేశంలో 36 అంశాలు ఆమోదం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధికి పలు అంశాలను ఆమోదించడం జరిగిందని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ తెలిపారు . మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను, పురపాలక సంఘ పట్టణ అభివృద్ధినీ దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 43 అంశాలతో కూడిన ఎజెండాను ఈ సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టగా పాలకవర్గ సభ్యులతో చర్చించి 36 అంశాలను ఆమోదించుకోడం జరిగిందని అన్నారు .మిగిలిన అంశాలను పూర్తి స్థాయిలో సమీక్షించి రాబోయే సమావేశం లో ప్రవేశపెట్టాలని వాయిదా వేయడం జరిగింది అన్నారు . ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా గారు, వైస్ చైర్మన్ దార్ల సందీప్ గారు, కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికుల గర్జన

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎంతోకాలంగా అపరిస్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హుజురాబాద్ తహశీల్దార్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్ మాట్లాడుతూ... పివి భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని అన్నారు. సిఎస్ఆర్



హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని, అదే విధంగా సహజ మరణానికి ఐదు లక్షలు పెంచాలని, పెండింగ్ క్లైమ్ వెంటనే నిధులను మంజూరు చేయాలని అన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన జీవో 12 ను రద్దు చేసి ప్రభుత్వ హెల్పర్ బోర్డు ద్వారానే కార్మికుల సంక్షేమ పథకాలు అందించాలని, రెన్యువల్ లేని 13 లక్షల మంది కార్మికుల లేబర్ కార్డు రెన్యువల్ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. 1996లో భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డులో అడ్వైజర్ కమిటి నియమించాలని, నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులు ఖర్చు చేయాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ నియమించకుండా ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి పేద నిర్మాణ కార్మికుల నోట్లో మట్టి కొడుతున్నారని అన్నారు. బోర్డు నుండి వాటా ఇవ్వలేదని చాకుమాపి వేలాది మంది కార్మికులకు నష్టపరిహారం ఇవ్వకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుకొని వందల కోట్ల ఇన్సూరెన్స్ కంపెనీలు దోచుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర మహేష్, కొడిమాల వెంకటేష్, మల్ల రవి, గుర్రం నాగయ్య, అన్నపు రమేష్, నీలం శ్రావణ్, పొడిచెట్టి ప్రభాకర్, పొడిసెట్టి ప్రభు, మాట్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాం:

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణిపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలిపారు. టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డీప్‌ఫేక్, ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ తప్పుడు ప్రచారం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన నాయకుడని, వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు కొనసాగితే చట్టపరంగా, రాజకీయంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు కుతుబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్, నల్లూరి సాగర్, బైండ్ల శ్రీకాంత్, దినేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు



పేకాట స్థావరం పై కొత్తపల్లి పోలీసుల దాడి...

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామ శివారులోనీ ఒక భవనంలో పేకాట



ఆడుతున్నారన్న సమాచారం మేరకు కొత్త పల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు ఎండి జాకీర్, అబ్దుల్ వదూద్, జాడి మహేందర్, ఎండి సద్దాం లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్లు, 6700 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలియజేశారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి :

బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లిలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ధోనికెల నవీన్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యత లేని, కుళ్లిపోయిన కూరగాయలతో భోజనం అందిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల పరిసరాల్లో కోతుల బెడద అధికంగా ఉండటంతో విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడిందని, వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో విద్యార్థులు దుర్వాసన మధ్య చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు.జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. అద్దె భవనాల్లో గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నప్పటికీ సొంత భవనాల నిర్మాణంపై ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని, విద్యారంగానికి భారీ నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం గురుకులాల పరిస్థితిని మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, కోశాధికారి తల్లోజి భాస్కర్, ఐటీ సెల్ కన్వీనర్ పాసుగంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు కొయ్యల లక్ష్మణ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు భీమ్నాథ్ విజయ్, గుండవెని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిని కాపాడాలి

ప్రజా అవసరాలకు

వినియోగించాలి

అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్‌కు

వినతిపత్రం అందజేసిన ఆర్టీఐ జిల్లా

అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్



కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ శివారులోని సర్వే నెంబర్లు 60, 61లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి రక్షి ంచి ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరుతూ ఆర్టీఐ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, గతంలో ఈ భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి సుమారు 35 మంది బీసీ లబ్ధిదారులకు గృహ నిర్మాణం కోసం పట్టాలు మంజూరు చేసింది. అయితే, లబ్ధిదారులు నిర్ణీత సమయంలో ఇళ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ పట్టాలను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ భూమి ఆక్రమణలకు గురయ్యే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే భూమికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న ఈ ప్రభుత్వ భూమిని గ్రామ ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సేవా కేంద్రాలు లేదా ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ ఊట్కూరి శ్రీలత రెడ్డి భూమిని పరిశీలించగా, సంబంధిత భూమి వివరాలు ఆన్‌లైన్ రికార్డుల్లో అందుబాటులో లేవని అధికారులు తెలిపినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భూమి రికార్డులను సక్రమంగా నమోదు చేసి ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామంలోని మంచినీటి బావులు, సైడ్ డ్రైనేజీలలో బ్లీచింగ్ చేపట్టడం, గ్రామ పరిశుభ్రతను మెరుగుపరచడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కూడా అడిషనల్ కలెక్టర్‌ను కోరినట్లు అక్కపెల్లి రవీందర్ తెలిపారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను

ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పోలీసు శాఖలో దీర్ఘకాలం పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసు అధికారులను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో పనిచేయడం అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని అన్నారు. ఉద్యోగ జీవితమంతా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించిన అధికారుల సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనేది సేవలకు ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని పేర్కొన్నారు. రిటైర్ అవుతున్న అధికారులు తమ అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా



వినియోగించుకోవాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అధికారులు శ్రీ జె. రవీందర్ (ఎస్ఐ), శ్రీ పి. రామచంద్రం (ఎస్ఐ), శ్రీ ఆర్. శ్రీనివాస్ (ఏఎస్ఐ), శ్రీ ఎస్. అంజనేయులు (ఏఎస్ఐ), శ్రీ జి. సత్యనారాయణ (ఏఎస్ఐ), మహ్మద్ సమ్దానీ (ఏఎస్ఐ), జి. మల్లారెడ్డి (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్), ఎం. కిష్టారెడ్డి (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్) లను జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించి, శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగ కాలంలో అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అధికారులు మాట్లాడుతూ, పోలీసు శాఖలో పనిచేసిన ప్రతి రోజు తమ జీవితంలో ఒక మధుర జ్ఞాపకమని పేర్కొన్నారు. తమ సేవా కాలంలో సహకరించిన జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సహోద్యోగులు, సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖలో పనిచేసే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా సమాజానికి తమవంతు సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు , సైదులు పోలీసు అధికారులు, సిబ్బంది మరియు రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగంలో చేసిన సేవలే శిరస్థాయిగా గుర్తింపు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ఉద్యోగ

విరమణ పొందుతున్న ఎస్‌బీ డీఎస్పీ

వెంకటరమణకు ఘన సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రతి ఉద్యోగి తన ఉద్యోగంలో చేసిన సేవలు శిరస్థాయిగా గుర్తింపు ఉంటాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీఎస్పీ వెంకటరమణ ఉద్యోగ విరమణ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వీకేబీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరై వెంకటరమణ ని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో శ్రీ వెంకటరమణ ఎన్నో సంవత్సరాల పాటు



అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించ ాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది వెంకటరమణ తో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను ప్రశంసించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, రవి, లక్ష్మీ నారాయణ, వేణు, ఎస్. ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



చార్ ధాం యాత్రలో కోరుట్ల ఆలయానికి 10వేల 116 సమర్పణ

కోరుట్ల, ప్రభాతవార్త :



రూ.3 కోట్ల వ్యయంతో త్వరలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి గోగులదిన్నె మార్కాపురం వాస్తవ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు చిలుకూరి జగన్ మోహన్ రెడ్డి సుబ్బలక్ష్మి ల దంపతులు రూ. 10వేల 116 విరాళం సమర్పించారు. శివాలయ నిర్మాణంలో తమ వంతు సహకారం అందించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నట్లు అంబటి శ్రీనివాస్ గురుస్వామి, అధ్యక్షులు తెలిపారు.

బీజేపీ పట్టణ ఐటీ సెల్ అధ్యక్షునిగా సాయి కృష్ణ

కోరుట్ల, ప్రభాతవార్త :



రాష్ట్ర పార్టీ నాయకత్వం, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డా. అనుప్ రావు , రాష్ట్ర నాయకుడు రుద్ర శ్రీనివాస్ , కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీ నారాయణ సంయుక్తంగా బీజేపీ పట్టణ ఐటీ సెల్ అధ్యక్షునిగా రాగంశెట్టి సాయి కృష్ణ ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. నూతనంగా నియామకమైన సాయి కృష్ణ మాట్లాడుతూ తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఐటీ సెల్ అధ్యక్షునిగా పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ అదినాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని అన్నారు.

ఆంజనేయ స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల పట్టణ శ్రీ శివాంజనేయ ఆలయం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి,నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్ లు,కో ఆప్షన్ లను సత్కరించిన ఆలయ చైర్మెన్, ఆలయ కమిటీ సభ్యులు.అంతకుముందు శివాంజనేయ ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా.జగిత్యాల పట్టణం లో నాణ్యతతో పనులు జరుగుతున్నాయి.నియోజకవర్గం లో అన్ని ఆలయాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేశా.మానవ సేవే మాధవ సేవ.హాస్పిటల్ మరియు ఆధ్యాత్మికత రెండు సేవా చేసే అదృష్టం భగవంతుని ఆశీస్సులతోనే సాధ్యం. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు 60 కంటి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి.జగిత్యాల జిల్లా కేంద్రంలో 750 పడకల ఆసుపత్రి సేవలు అందుబాటులోకి రానున్నాయి.235 కోట్ల తో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది.62 కోట్ల తో జగిత్యాల పట్టణంలో సీసీ రోడ్డు డ్రైనేజీ ల సమస్యలకు శాశ్వత పరిష్కారం అని అన్నారు.భక్తి భావన తోనే మానసిక ప్రశాంతత కలుగుతుంది అని అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నాయకులు సమిండ్ల శ్రీనివాస్,గట్టు సతీష్,గిరి నాగభూషణం,కొత్త ప్రతాప్,కొత్త మోహన్,ప్రశాంత్ రావు, శ్రీనివాస్,బిక్షపతి,సాయి,కౌన్సిలర్ లు,నాయకులు పాల్గొన్నారు

ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడమే తనిఖీల ఉద్దేశ్యం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా

ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

కాటారం, పోలీస్ సబ్ డివిజనలో

కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ

కాటారం, జూన్ 30, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వార్షిక తనిఖీల్లో భాగంగా కాటారం పోలీస్ స్టేషన్ మరియు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం స్టేషన్ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. తనిఖీల్లో కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ, కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై చంద్రగిరి శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పదవీ విరమణ అనంతరం

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

వరంగల్ పోలీస్

కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ క్రైం జూన్ 30 ప్రభాతవార్త



పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడారు. పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు బాధ్యతయుతమైన విధులు నిర్వర్తించడంతో పాటు నేటి తరం పోలీసులు అదర్శంగా నిలుస్తున్నారని, పదవీ కాలంలో శాంతి భద్రతల పరిరక్షణకై నిత్యం విధులకు అంకితమైన పోలీస్ అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయాన్ని గడపాలని భవిష్యత్తులో సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. పదవీ విరమణ పొందిన వారిలో అడిషినల్ డిసిపి రవి, ఎస్.ఐలు విజయ్‌కుమార్, రాజయ్య, రవీందర్ రెడ్డి, విజయ్‌కుమార్, జనార్థన్, ఆమరేందర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, సంపత్, రమేష్, ఏ.ఎస్.ఐలు రమేష్, రాంధన్, బుచ్చయ్య, నర్సింగ రావు, సత్తయ్య, హెడ్ కానిస్టేబుల్లు రవికుమార్, ప్రభాకర్, కుమార స్వామి, సత్యదేవ్, కానిస్టేబుళ్ళు గ్యామ, సుధాకర్, సలావుద్దీన్ వున్నారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్, ఏసిపిలు అంతయ్య, సురేంద్ర, ఆర్.ఐలు సతీష్, స్పర్జన్ రాజ్, హన్మకొండ ఇన్స్ పెక్టర్ శివకుమార్, ఆర్.ఎస్.ఐ శ్రావణ్‌కుమార్‌తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టిజి సిపిగేట్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 30 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ షెడ్యూల్‌ను కన్వీనర్ ఆచార్య కట్టరాజేందర్ విడుదల చేశారు. జూలై 8నుంచి 15వరకు మూడుసెషన్లలో వివిధ సబ్జెక్టుల పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. 52,929 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 16,723పురుష అభ్యర్థులు 36,202 మహిళా అభ్యర్థులు, నలుగురు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 12 ప్రాంతీయ పరీక్షకేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తామని, మిగతా వివరాలను వెబ్‌సైట్‌లో సంప్రదించగలరని వారు తెలిపారు.

తెలుగు నూతన పాఠ్యప్రణాళిక ఆమోదం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 30 ప్రభాతవార్త :



కేయూ తెలుగు విభాగంలో పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు డా.చిర్ర రాజు అధ్యక్షతన పాఠ్యప్రణాళిక సంఘ సమావేశం తెలుగు విభాగంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించిన పి.జి నాలుగుసెమిస్టర్లు, డిగ్రీ మూడవ, నాలుగవ సెమిస్టర్‌తెలుగు పాఠ్యాంశాల నూతన సిలబస్‌ను సభ్యులు సమగ్రంగా చర్చించి రూపొందించారు. అనంతరం రూపొందించిన నూతన సిలబస్‌ను బిఓఎస్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి కమిటీ సభ్యుల ఆమోదించారు. సమావేశంలో పాఠ్య ప్రణాళిక సంఘసభ్యులు, తెలుగుశాఖ అధ్యక్షులు డా.మామిడి లింగయ్య, డా.బి.సీతారాం, డాక్టర్ కె.భారతి, డాక్టర్ ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్య నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హాజరై రిటైర్డ్ అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ సౌకర్యాలను పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనేక ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను సమర్థవంతంగా నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు.పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆనందకరమైన జీవితం గడపాలని సూచించారు. సన్మానితులైన అధికారులు ఎండి.షాఖాన్ - ఎస్సై,2 గోరి కొత్తపల్లి భూపాలపల్లి జిల్లా, పులియాల రాజిరెడ్డి , ఎస్సై , పిసిఆర్, భూపాలపల్లి పోలీస్ కార్యాలయం, రాజారపు వెంకటరత్నం - ఏఎస్ఐ, మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లను సన్మానింపజేశారు.ఈ సందర్భంగా రిటైర్డ్ అధికారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి వారి విశిష్ట సేవలను గుర్తించారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి గౌరవం లభించడమే కాకుండా, ప్రస్తుత పోలీస్ సిబ్బందికి కూడా ఇది ప్రేరణగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అబ్దుల్ అలీమ్ సేవలను ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాల పల్లిలోని ఐ.డి.ఓ. సి.లో మంగళవారం ప్రభుత్వ సేవల నుంచి పదవీ విరమణ పొందిన మొహమ్మద్ అబ్దుల్ అలీమ్, సబ్ యూనిట్ ఆఫీసర్ గౌరవార్థం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అలీమ్ కుటుంబ సభ్యులు, వైద్యాధికారులు, కార్యక్రమాధికారులు, సహచరులు, మిత్రులు, మినిస్టీరియల్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది హాజరై, ఆయన అంకితభావంతో చేసిన సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. మధుసూదన్ మాట్లాడుతూ...మొహమ్మద్ అబ్దుల్ అలీమ్ తన ఉద్యోగ జీవితమంతా చూపిన నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో కూడిన సేవలను ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.డా. ఎం. కొమరయ్య మాట్లాడుతూ..అలీమ్ అంకితభావంతో, నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగి అని, ఆరోగ్య శాఖకు ఆయన అందించిన విలువైన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని ప్రశంసించారు.కార్యక్రమం చివరలో మొహమ్మద్ అబ్దుల్ అలీమ్ ఆరోగ్యకరమైన, ఆనందకరమైన, ప్రశాంతమైన పదవీ విరమణ జీవితం కలగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. హాజరైన వారిలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సందీప్, డాక్టర్ నాగరాణి, కె. ప్రసాద్, ఎం.డి. ఫైజ్‌మొహియుద్దీన్, ఎస్‌కె. హసన్, సాజిద్ హుస్సేన్, ఎస్‌కె. జమాల్ ఉద్దీన్, శ్రీదేవి, రేష్మాతో పాటు ఆరోగ్య శాఖకు చెందిన ఇతర అధికారులు, మినిస్టీరియల్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఉన్నారు.

ద్రావిడ సొసైటీ రాజకీయాలు పుస్తకావిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 30 ప్రభాతవార్త :

ద్రవిడియన్ పొలిటికల్‌సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 9,10తేదీలలో నిర్వహించిన జాతీయ ఆన్‌లైన్ సదస్సు ప్రొసీడింగ్స్‌ను అండర్ స్టాండింగ్ ద్రవిడియన్ సొసైటీ అండ్ పాలిటిక్స్ పుస్తకంను రాజనీతిశాస్త్ర విభాగం అల్మనిహాలులో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం విచ్చేసి సదస్సులో సమర్పించిన పేపర్స్ ప్రచురించడం అంటే వాళ్లకు ఎంతో గొప్పఅవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ గడ్డం కృష్ణయ్య మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల యొక్క సంస్కృతి సంప్రదాయాలు రాజకీయ అవసరాలు ప్రజలఅవసరాలను గుర్తించి వారికి ఉత్తరాది రాష్ట్రాలతో జరిగే లాభనష్టాలను వివరించిందని తెలిపారు. సభాధ్యక్షులుగా డాక్టర్ పాలమాకుల కొమురయ్య వ్యవహరించారు. పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ నాగరాజు వాడపల్లి పుస్తకం, సెమినార్ ఆవశ్యకతను వివరించారు. డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ సత్యనారాయణ, డా.సోమలింగం, జి.నరేష్ కుమార్, డా.కల్లేపల్లి ప్రశాంత్, జి.సురేష్, లీలావతి బిట్ల, రుబీనా పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వృద్ధులకు టాస్కా ఆసరా

సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి

హరి అశోక్ కుమార్.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉంటుందని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,సీనియర్ న్యాయ వాది హరి అశోక్ కుమార్ అన్నారు. ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో 15వ ప్రపంచ వృద్ధుల వేధింపుల నిరోధక అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును పట్టణములోని బ్రహ్మంగారి గుడి ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సదస్సుకు ముందు పాత బస్ స్టాండ్ నుంచి బ్రహ్మంగారి గుడి వరకు వృద్ధులపై వేధింపులు అరికట్టాలనే నినాదాలతో సీనియర్ సిటిజెన్స్ ర్యాలీ నిర్వహించారు.మెట్ పల్లి డివిజన్ ఆధ్వర్యంలో ముద్రించిన వయోధికుల వేధింపుల నివారణ అవగాహన ప్రచార పత్రికలను హరి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 24 మంది సీనియర్ సిటిజెన్లను టాస్కా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి,బర్ల సాయన్న ల చేతుల మీదుగా అసోసియేషన్ మెమంటోలు, చట్టం పిలుపు పుస్తకాలను అందించి పట్టు శాలువాలతో సన్మానించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో నర్సింహా రావులు వృద్ధుల కేసుల పరిష్కారం లో తమ అసోసియేషన్ సహకారం తో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.తల్లి దండ్రులైన వృద్ధులను నిరా ధరణ కు, వేధింపులకు గురించేస్తే వారి కొడుకులు, కూతుర్లు, వారసులకు 6 మాసాల జైలు శిక్ష తో పాటు జరిమానా ఆర్డీవో విధిస్తారని,మాయ మాటల్తో, మోసంతో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకొని పోషించక పొతే తిరిగి అట్టి ఆస్తులను తల్లి దండ్రుల పే రిట మార్చే అధికారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులయి న వారు తమ తల్లి దండ్రుల ను నిరాధరణకు గురి చేస్తే వారి వేతనంలో నుంచి ప్రతి నెల 15 శాతం లేదా, రూ.10 వేలు కట్ చేయించి వారి తల్లి దండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయించే అధికారం కలెక్టర్ కు ఉందని చట్టాల్లోని అంశాలను వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టాన్ని అమలుల్లోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు. సదస్సులో సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఓజ్జల బుచ్చి రెడ్డి,ప్రధాన కార్యదర్శి సొడాల కమలాకర్, కోశాధికారి మద్దెనపెల్లి స్వామి,నాయకులు బర్ల సాయన్న, నాగేందర్ రావు,ఏన్. రమా దేవి, బి. లత, కరుణ, విజయ లక్ష్మి,మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లా పూర్ మండలాల సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్ నిధులు విడుదల చేయాలి

ఆర్డీవో కు వినతి.

బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ర.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యార్థుల ఫీజుల రియంబర్స్ మెంట్ నిధులను విడుదల చేయకపోవడంతో నిరుపేద విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, వెంటనే నిధులు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి నరేంద్ర అన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థలను భావి భారత విద్యార్థుల భవిష్యత్తును కాలరాసే విధంగా ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని తొలగించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, బీసీలకు విద్యను అందని ద్రాక్షల చేస్తున్న ప్రభుత్వ ప్రయత్నాన్ని మాను కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయకపోవడంతో ఉన్నత విద్య కోసం విద్యార్థుల తమ కళాశాలలో చదివిన సర్టిఫికెట్లను ఫీజు బకాయిలు ఉన్నదంటు కళాశాల నిర్వాహకులు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించాలి నిరుపేదలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించని యెడల జులై మాసంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల యువతతో పాటు ఇతర వర్గాలతో కలిసి ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని బీసీ విద్యార్థి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజ్ కుమార్ యాదవ్, నాయకులు ఎండి ముక్తార్,చరణ్,మహేష్ కారం సాయివర్ధన్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాంప్రసాద్

మల్లాపూర్,ప్రభాతవార్త: మల్లాపూర్ మండల ప్రెస్ క్లబ్ టియూ డబ్ల్యూజె హెచ్143 అధ్యక్షుడిగా రుద్ర రాంప్రసాద్ ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా యూనియన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మల్లాపూర్ లో వెంకటేశ్వర దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో టియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు,గంగుల రాంగోపాల్,జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు శిఖరి రామకృష్ణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అంజు గౌడ్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు గా సుతరి కృష్ణమాచారి,అధ్యక్షులుగా రుద్ర రాంప్రసాద్,ఉపాధ్యక్షులు గా ఉడుగుల గంగాధర్,ప్రధాన కార్యదర్శి గా నూనె ఆంజనేయులు,కార్యదర్శి గా మోర సతీష్,కోశాధికారి గా ఆదరి రాజేందర్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులు కనుక సంజీవ్, జిల్లా కార్యదర్శి తోకల పవన్,ఎలక్ట్రానిక్ మీడియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంబి మహేష్,తాజా మాజీ అధ్యక్షులు ముత్యాల రమేష్,సభ్యులు ఆకుతోట నర్సయ్య, జరుపుల రమేష్, వంగ శేఖర్, దొంతి సుధాకర్, ఎగ్యారపు శ్రీనివాస్, బండారి వెంకటేష్,ముదంపల్లి మహేష్,తదితరులు పాల్గొన్నారు.



వర్షాకాలం పరిశుభ్రత , డ్రైనేజీవ్యవస్థ పై దృష్టి సారిస్తాం

కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : వర్షాకాలంలో పట్టణంలో పరిశుభ్రతతో పాటు డ్రైనేజీలో పూడిక తొలగింపు పనులు చేపడతామని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు మంగళవారం మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీల పూడిక తొలగించి శుభ్రపరిచే పనులను వేగవంతం చేయాలని, వర్షపు నీరు నిల్వ కాకుండా తగిన చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సభ్యులు సూచించారు. అలాగే కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సభ్యులు కోరారు. దీనిపై స్పందించిన చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి, సభ్యుల సూచనల మేరకు అన్ని వార్డుల్లో వర్షాకాలానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

మిత్రుని పేరుతో ఫ్రెండ్స్ అన్నదానం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



చిన్నతనం నుండి వారితో కలిసి మెలిసి తిరిగిన మిత్రుడు మైలారపు ప్రశాంత్ (సురేష్) గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందడంతో ఆయన పేరుతో ఫ్రెండ్స్ కల్చరల్ సభ్యులు మంగళవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బిట్లుగు కార్తీక్, ఆగ సురేష్, కమటం భరత్, పారిపెల్లి రాజు, చిట్యాల అరుణ్, కోట రాజేందర్, బాలే రాజ్ పాల్, కట్ట లక్ష్మణ్, , పారిపెల్లి సుధాకర్, రాంపెల్లి నాగేష్, సొగాల అంజి, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పొండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ అదనపు కార్యదర్శికి సన్మానం.

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర యువజన విభాగం అదనపు కార్యదర్శిగా ఎన్నికైన మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలారపు రాంబాబు ని మంగళవారం వాసవి విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ నేను ఎంత ఎదిగిన అది మీ అందరి అభిమానమని నేను మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఇంకా మరెన్నో గొప్ప గొప్ప పదవులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి విద్యా కమిటీ అధ్యక్షులు పడిగలా శ్రీనివాస్, కార్యదర్శి బండారి శివ, కోశాధికారి చీలమంతుల శివ, సంయుక్త కార్యదర్శి పాంపట్టి అరుణ్ లు పాల్గొన్నారు

పసరలో పోలీసుల హెచ్చరిక

గోవిందరావుపేట ప్రభాతవార్త చట్టాలు తెలియకపోవడం ఇకపై సాకుగా చెల్లదని పసర ఎస్ఐ తాజుద్దీన్ తేల్చిచెప్పారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన సివిల్ రైట్స్ డేలో ఆయన ప్రజలకు ఘాటుగా చురక లంటించారు.“చట్టం తెలియదు కాబట్టి తప్పు చేశాం అంటే కుదరదు. చట్టాలపై అవగాహన లేకపోవడమే నేరాలకు ఊతమిస్తోంది. ప్రతి ఒక్కరూ చట్టాలను తెలుసుకొని తీరాలి“ అని ఎస్ఐ హెచ్చరించారు. ఎస్.ఐ. తాజుద్దీన్ ఘాటు వ్యాఖ్యలు: కక్షలు, కార్పణ్యాలు పక్కనపెట్టి చట్టాన్ని గౌరవిస్తూ బతకడం నేర్చుకోండి.లింగ వివక్ష వద్దు ఆడమగ తేడా చూపిస్తే చట్టం ఊరుకోదు. సమానత్వం పాటించాల్సిందే.సాకులు వినంసమాజం బాగుపడాలంటే ముందు మీరు మారాలి. అవగాహన కోసం పోలీస్ స్టేషన్‌కు రండి, సహకరిస్తాం.చట్టాన్ని లెక్కచేయని వారిని చట్టమే లెక్కచూస్తుంది“ అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ ఎస్ఐ ఎర్రయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఎగువ మానేరులో తక్షణమే పూడిక తీయాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

చారిత్రక నేపథ్యం ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టులో తక్షణమే పూడిక మట్టిని తీయించి, కోతకు గురైన ఆప్రాన్ తో పాటు కుడి, ఎడమ కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ప్రాజెక్టు సమస్యలపై ఒక ప్రకటనలో మాట్లాడారు. హైదరాబాద్ సంస్థానాన్ని పాలించిన ఏడవ నిజాం నవాబు.. సుమారు రూ.2.5 కోట్ల ఖర్చుతో 2.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థంతో ఈ ప్రాజెక్టును నిర్మించారని ఆయన గుర్తుచేశారు. ప్రధానంగా పాల్వంచ వాగు, వెల్లి వాగు వరద నీటితో నిండే ఈ ప్రాజెక్టు ఈ ప్రాంత రైతులకు జీవనాధారంగా మారిందన్నారు. అయితే, 76 సంవత్సరాలుగా సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ప్రాజెక్టులోకి భారీగా మట్టి చేరిందని, దీంతో నీటి నిల్వ సామర్థం క్రమంగా 1.4 టీఎంసీలకు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గతంలో వచ్చిన వరదల కారణంగా సుమారు 100 మీటర్ల ప్రాజెక్ట్ లైనింగ్ ఆప్రాన్ తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు. సుమారు 73 కిలోమీటర్ల మేర ఉన్న ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను జాతీయ ఉపాధి హామీ పథకం కూలీల ద్వారా శుభ్రపరచి, అవసరమైన చోట తక్షణమే



మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. 3.8 కిలోమీటర్ల ఆనకట్టకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయడంతో పాటు, ప్రాజెక్టులోని 33 షట్టర్లకు రిపేర్లు చేయాలన్నారు. ప్రాజెక్టులో పూడిక తీయగా వచ్చిన అత్యంత విలువైన ఒండ్రు మట్టిని పరివాహక ప్రాంత రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం వెంటనే ఎగువ మానేరు ప్రాజెక్టుకు నిధులు విడుదల చేసి, ఈ పనులన్నీ సత్వరమే పూర్తి చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, అన్నల్దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమములో అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు

తంగళ్ళ పల్లి, ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో గడ్డం శ్రీనివాస్,గడ్డం తిరుమల ల ఆధ్వర్యంలో వృద్ధురాలికి దహన సంస్కారాలు నిర్వహించారు.గోగుల లక్ష్మీ భర్త తిమ్మయ్య వయసు 65 సంవత్సరాలు వేములవాడ కు ఎక్కడి నుండి వచ్చిందో తెలియదు.పక్షవాతంతో కాళ్ళు,కుడి చెయ్యి పనిచేయక దినస్థితిలో రోడ్డు పై వున్నా వృద్ధురాలిని వేములవాడ పోలీసులు సిరిసిల్లా ఏరియా హాస్పిటల్ లో చేర్పించారు.ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్,జిల్లా సంక్షేమ అధికారి అమ్మ అనాథ వృద్ధాశ్రమం వారికి తెలుపగా వృద్ధాశ్రమములో చేర్పించుకుని 18 నెలలు వృద్ధురాలికి సేవలందించారు.వృద్ధురాలు అనారోగ్యంతో సహజ మరణం చెందగా వృద్ధురాలికి నా అనే వారు ఎవరు లేక పోవడంతో మండల,జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చి అమ్మ అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గడ్డం కృష్ణవంశీ,గడ్డం దిలీప్ కుమార్,గడ్డం పురుషోత్తం,కనకమ్మ,గ్రామ పంచయితీ సిబ్బంది తదితరులున్నారు..

పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

నిత్యావసర సరుకులు, గ్యాస్ సిలిండర్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో మెనూ ఛార్జీలను తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం భారీ ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ నిరసనలో పలు కీలక డిమాండ్లను ప్రభుత్వ ముందు ఉంచారు. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచడంతో పాటు, మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వమే ఉచితంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు నెలకు రూ. 10,000 వేతనం వెంటనే చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేసి రూ. 26,000 కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించకపోతే, వచ్చే నెల 10వ తేదీ నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీల క్యాంపు కార్యాలయాల ఎదుట ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

దమ్ములేని బస్సుల్లో దుమ్ము రేపుతున్న జనాలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం ప్రభుత్వ ఆదాయానికి గండిగా మారుతుంది.ఈ పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల వేల కోట్ల రూపాయలను రవాణా సౌకర్యం కోసం వాడుతున్నారు.ఎలక్షన్ లో వేసిన చిన్న సెంటిమెంట్ ప్రభుత్వ ఆదాయానికి ఎంతో గండి,మహిళలు ఉచిత బస్ ప్రయాణాన్ని నూటికి నూరుశాతం వినియోగించుకుంటున్నారు.అనే దానికి ఉదాహరణలు కూరగాయలు కొనుగోలు చేయడానికి కూడా మహిళలు బస్ ను వినియోగిస్తున్నారంటే ఉచితం అంటే ఎంత విలువ తక్కువ అని అర్థమవుతుంది.ఏ బస్ చూసినా మహిళలతో కిటకిటలాడుతోంది.బస్ లో సీటు కోసం మహిళల దాడులు అంతా ఇంతా కాదు సినిమాలో మాదిరి ఫైటింగ్ దృశ్యాన్ని తలపిస్తున్నాయి.బస్ లో 90 శాతం మహిళలు వుంటే పురుషులు 10 శాతానికి తక్కువే ఉంటూన్నారు.అంటే 100 లో 10 మంది పురుషులు వుంటే 90 మంది మహిళలు ఉంటున్నారు.అవసరానికి మించి అనవసర ప్రయాణాలు,బస్టాండ్ లో,రోడ్ల పైన,పట్టణాల్లో,గ్రామాల్లో ఎక్కడ చూసినా,మహిళలే, వినియోగంలో ముందంజ,ఆదాయంలో వెనుకంజ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉంది అంటే ఈ పథకం అవసరమా అని కొందరు మేధావులు ప్రశ్నలు వేస్తున్నారు.

సిరిసిల్లలో కలుషిత ఆహార కలకలం

మిక్చర్‌లో బల్లి కళేబరం ! బాలాజీ ఆనంద్ స్వీట్ హౌజ్ నిర్లక్ష్యంపై మండిపడుతున్న స్థానికులు ప్రశ్నించిన వినియోగదారుడిపై సిబ్బంది దురుసు ప్రవర్త దుకాణాన్ని సీజ్ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారు లను కోరుతున్నారు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

సిరిసిల్ల పట్టణంలో కలుషిత ఆహార పదార్థాల విక్రయాలు మళ్లీ కలకలం రేపుతున్నాయి. తాజాగా పట్టణంలోని ప్రముఖ బాలాజీ ఆనంద్ మిఠాయి బండార్ స్వీట్ హౌజ్‌లో విక్రయించిన మిక్చర్‌లో చనిపోయిన బల్లి రావడం స్థానికులను తీవ్ర ఆందోళన గురిచేసింది. వివరాల్లోకి వెళితే.. పట్టణానికి చెందిన చందు అనే వ్యక్తి బాలాజీ ఆనంద్ స్వీట్ హౌజ్‌లో మిక్చర్ కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లాడు. ఆ మిక్చర్‌ను అతని ఇద్దరు పిల్లలు తింటున్న క్రమంలో, అందులో చనిపోయిన బల్లి కనిపించడంతో ఒక్కసారిగా కంగుతిన్నారు. పిల్లలు అప్పటికే కొంత మిక్చర్ తినేయడంతో తీవ్ర ఆందోళనకు గురైన బాధితుడు.. వెంటనే దుకాణం వద్దకు వెళ్లి నిర్వాహకులను నిలదీశారు. తమ తప్పును అంగీకరించి బాధ్యత వహించాల్సిన స్వీట్ హౌజ్ సిబ్బంది, అందుకు భిన్నంగా అత్యంత నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పడమే కాకుండా కస్టమర్‌పై దురుసుగా ప్రవర్తించారు. సిరిసిల్లలో కలుషిత ఆహారం వెలుగుచూడటం ఈమధ్య కాలంలో ఇది రెండోసారి. ఇటీవల పానీపూరి తిని ఏకంగా 17 మంది అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన ఘటన మరువక ముందే.. ఈ తాజా ఘటన చోటుచేసుకోవడం విమర్శలకు తావిస్తోంది. వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతుండటంతో సిరిసిల్లలో ఫుడ్ సేఫ్టీ (ఆహార భద్రత) అధికారుల పనితీరుపై తీవ్ర స్థాయిలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో, ముఖ్యంగా చిన్నారుల ప్రాణాలతో ఆటలాడుతున్న బాలాజీ ఆనంద్ స్వీట్ హౌజ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి ఆ దుకాణాన్ని వెంటనే సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



సిరిసిల్ల వార్త



దాచారంలో పౌరహక్కుల దినోత్సం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని దాచారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం పౌర హక్కుల దినం నిర్వహించారు.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరు కలిసి కట్టుగా జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలోఎస్సి ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు పసుల బాలరాజు,ఆర్ ఐ సంతోష్,హెడ్ కానిస్టేబుల్ ఎం డి ఫసియొద్దీన్,రాజేందర్, వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులుగా బాల్ రెడ్డి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వెల్జీపూర్ గ్రామ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షులుగా మూల బాల్ రెడ్డి మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.సభ్యులుగా చిట్యాల శ్రీనివాస్,చిలువేరి మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు.పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.నూతన అధ్యక్షునికి గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సీపీఐ సిరిసిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జాబితాల ప్రక్షాళన పేరుతో పేదలు, దళితులు, మైనార్టీలు, వలస కార్మికుల ఓటు హక్కు గల్లంతయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హుల పేర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించవద్దని, అభ్యంతరాలు తెలిపేందుకు ప్రజలకు తగిన సమయం ఇవ్వాలని కోరారు. నిరక్షరాస్యులకు ఫారాలు నింపడంలో బీఎల్‌వోలు సహాయం చేయాలన్నారు. ఓటరు గుర్తింపు కోసం ఆధార్ కార్డుతో పాటు చట్టబద్ధమైన ఇతర పత్రాలను కూడా స్వీకరించాలని డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాలతో ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోయినా, ప్రజాస్వామ్య హక్కులపై దాడి జరిగినా సీపీఐ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని ఆయన హెచ్చరించారు.

రాత్రి కురిసిన వర్షానికి కూలిన ఇల్లు

కుటుంబాన్ని పరామర్శించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి కట్కూరి సురేఖ శ్రీనివాస్ ఇల్లు కూలిపోవడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, వార్డు సభ్యులు పొన్నం రాహుల్ తదితరులు పాల్గొన్నారు



ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల, జగిత్యాలలో కొత్త ప్రిన్సిపాల్‌గా డా. పి. ఇందిరాదేవి బాధ్యతల స్వీకరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల, జగిత్యాలలో నూతన ప్రిన్సిపాల్‌గా డా. పి. ఇందిరాదేవి నేడు పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. అశోక్ పదవీ విరమణ సందర్భంగా ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పదవీ విరమణ పొందుతున్న ప్రొఫెసర్ ఏ. అశోక్ మరియు బి. ప్రభులకు ఘనంగా అభినందనలు తెలియజేసి, వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ డా. పి. ఇందిరాదేవి మాట్లాడుతూ, 60 సంవత్సరాల చరిత్ర కలిగిన



ప్రతిష్టాత్మకమైన ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాలలో పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కళాశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉత్తమ అవకాశాలు అందేలా అధ్యాపకులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు.పదవీ విరమణ పొందిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. అశోక్ మాట్లాడుతూ, తన సేవా కాలంలో కళాశాల అభివృద్ధికి సహకరించిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డా. పి. రాజు, డా. జి.వి.ఆర్. సాయి మధుకర్, ఏ. గోవర్ధన్, కె. సురేందర్, కె. శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది బి. ప్రభు, నీరజ, లక్ష్మ ణ్, పెద్దిరాజు, గంగారాజు, ముజాహిద్, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రొఫెసర్ ఏ. అశోక్, బి. ప్రభు కుటుంబ సభ్యులు, మిత్రులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.కళాశాల అభివృద్ధికి నూతన ప్రిన్సిపాల్ నాయకత్వం మరింత దోహదపడుతుందని అధ్యాపకులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు



నిధులు విడుదల చేయండి

పెండింగ్ పనులు పూర్తి చేయండి ఎంపీడీవోకు సర్పంచుల వినతి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ సర్వసభ్య సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరుతూ మంగళవారం మండల గ్రామ సర్పంచులు ఎంపీడీవోను కలిసి వినతిపత్రం అందజేశారు.తాము పదవీ బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క మండల సర్వసభ్య సమావేశం కూడా నిర్వహించకపోవడంపై సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీల్లో చేపట్టాల్సిన తాగునీటి సరఫరా,పారిశుద్ధ్య నిర్వహణ,సీసీ రోడ్ల నిర్మాణం,డ్రైనేజీలు,వీధి దీపాల ఏర్పాటు,నిధుల కేటాయింపు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గ్రామాల అభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచులకు తగిన ప్రాధాన్యం కల్పిస్తూ ప్రతి నెలా మండల సర్వసభ్య సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.అలాగే గ్రామపంచాయతీలకు అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేసి,పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవోను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజేందర్,నతీష్,మహేష్,గంగన్న,వంశీ,రవి,కవిత,స్వామిరెడ్డి లక్షి ్మ,రాధ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ స్కాలర్షిపులు వెంటనే విడుదల చేయాలి

పెండింగ్‌లో ఉన్నస్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్

బకాయిలను వెంటనే విడుదల చేయాలి

రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్షి ్మనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు పేర్కొన్నారు .ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్షి ్మనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.8,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుతున్న ప్రతి అర్హ విద్యార్థికి ఎలాంటి జాప్యం లేకుండా స్కాలర్‌షిప్‌లు అందించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల బంద్‌ను మరింత ఉద్ధృతం చేయడంతో పాటు ఐదు లక్షల మంది విద్యార్థులతో భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు వెన్న మహేష్, ఎస్సీ, ఎస్టీ, బీసీ జిల్లా జేఏసీ అధ్యక్షుడు మానాల కిషన్, జిల్లా జేఏసీ నాయకుడు దూడ తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల మండల అధ్యక్షుడు బిందెల మల్లయ్య, రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ హృషీకేష్ తదితరులు పాల్గొన్నారు.

శత శాతం విద్యార్థులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త

:విద్యార్థులు పాఠశాలలకు శత శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ బంక్ ఏరియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించి వంటశాల, సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ జయప్రద, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ కు వినతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ పరిధిలోని ధరూర్ కాంప్లెక్స్ సమీపంలో గల సర్వే నెంబర్లు 354, 355, 356, 361, 362 పరిసర ప్రాంతాల మధ్యతరగతి నివాసితులు నివసిస్తున్నారని రోడ్డు విస్తరణ చేపట్టాలంటూ జగిత్యాల పురపాలక సంఘ కమిషనర్ సత్య ప్రణవ్ కు ఆయా కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల కాలనీవాసులు మాట్లాడుతూ కరీంనగర్‌జగిత్యాల ప్రధాన రహదారిపై గల మానస ఎక్సలెన్స్ స్కూల్ ప్రక్కనుండి ధరూర్ వాటర్ ట్యాంకు మీదుగా వెళ్ళే దారి ప్రస్తుతం కేవలం 10 అడుగుల వెడల్పు మాత్రమే ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని.గతంలో స్థానిక ప్లాట్ల యజమానులు ప్రజాప్రయోజనార్థం తమ స్వంత భూములను సైతం స్వచ్ఛందంగా రహదారి కొరకు వదిలిపెట్టారని వారు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చామని పేర్కొన్నారుఈ అంతర్గత లింక్ రోడ్డు ధరూర్ గ్రామస్థుల వ్యవసాయ,వ్యవసాయేతర అవసరాలకే కాకుండా అంతర్గాం,లింగంపేట,రైల్వే స్టేషన్‌కు వెళ్ళేవారికి కూడా ఒక ముఖ్యమైన ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతోందని బాధితులు పేర్కొన్నారు.ప్రస్తుతం ఈ దారిని ఆనుకొని ఉన్న ఎస్ఆర్ఎస్పీ స్థలాన్ని అమరవీరుల స్తూపం పార్కుతో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జారీ చేసిన జీవో నెం.168 నిబంధనల ప్రకారం పట్టణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు తప్పనిసరిగా కనీసం 30 ఫీట్ల వెడల్పు ఉండాలనే నిబంధన అమల్లో ఉందని స్థానికులు పునరుద్ఘాటించారు అన్నారు. భవిష్యత్తులో జగిత్యాల పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి ఈ బైపాస్ రోడ్డు ఎంతో కీలకంగా మారనుందని స్థానిక నివాసితులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రధాన రోడ్డుపై ధర్నా రాస్తాలు చేసినప్పుడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి,వివిధ రాజకీయ పార్టీలు లేదా ప్రజా సంఘాల ధర్నాలు, రాస్తారోకోల సమయాల్లోనూ,వినాయక నిమజ్జనం వంటి భారీ ఉత్సవాల సందర్భాల్లోనూ పట్టణంలో ట్రాఫిక్ స్తంభించకుండా వాహనాలను ఈ రహదారి గుండా సులభంగా మళ్ళించడానికి వీలవుతుందని పట్టణంలో ట్రాఫిక్ జాము కాకుండా ఉంటుందని వారు పేర్కొన్నారు..ఇప్పటికే కరీంనగర్ రోడ్డు నుండి అమరవీరుల స్థూపం పార్కు చివరవరకు కొంతమేర 30 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరిగిందని,కావున మిగిలిన రోడ్డు భాగాన్ని కూడా జిల్లా పోలీస్ కార్యాలయ సరిహద్దును ఆనుకొని పూర్తిగా 30 ఫీట్ల వెడల్పుతో విస్తరించి,త్వరితగతిన శాశ్వత రహదారిగా రూపకల్పన చేయాలని స్థానిక ప్లాట్ల యజమానులు, ఆయా ప్రాంత నివాసితులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారుల స్పందించి 30 పిట్లతో రోడ్డు వెడల్పు చేయాలని దీంతో పట్టణ ప్రజలతో పాటు, ఈ ప్రాంత ప్రజలకు అందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఐదిపల్లి హనుమంతరావు, తుమ్మనపల్లి పురుషోత్తం ఏలేటి రమణారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ వినతి

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:..

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, సురక్షి తమైన మంచినీటిని సరఫరా చేయాలని కోరుతూ 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ నిధులు దుర్వినియోగం కాకుండా సరైన నాణ్యత ప్రమాణాలతో ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పట్టణంలో దోమల నివారణకు, మురికి కాలువల పూడికతీతకు, బ్లీచింగ్ పౌడర్, కెమికల్స్ కొరకు గత కౌన్సిల్‌లో రూ. 25 లక్షల నిధులు కేటాయించారని గుర్తుచేశారు. ఈ ప్రజాధనం దుర్వినియోగం కాకుండా నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలన్నారు. అలాగే కార్మికుల రక్షణ కొరకు ఆప్రాన్లు, బూట్లు, ఇతర వస్తువుల కోసం రూ. 9 లక్షల బడ్జెట్ కేటాయించారని, వాటిని నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు చేసి కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ పారిశుద్ధ్య, శానిటేషన్ విభాగాలు సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టి మురికినీరు రోడ్లపై, గుంతల్లో నిల్వ ఉండకుండా చూడాలన్నారు. రోడ్ల పక్కన ఉండే టిఫిన్ సెంటర్లు, హోటళ్ల వద్ద ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఇళ్ల పరిసరాల్లో, స్లాబులపై కొబ్బరి చిప్పలు, గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే డెంగ్యూ వ్యాధికి కారణమయ్యే దోమలు వృద్ధి చెందుతాయని, దీనిపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పట్టణంలో ఎక్కడైనా మంచినీటి పైపులు పగిలిపోతే సత్వరమే మరమ్మతులు చేసి, కలుషిత నీరు సరఫరా కాకుండా సురక్షి తమైన తాగునీటిని అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యాలను అధిగమించాలి

నిర్మాణాల వేగం పెంపునకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు వీలుగా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహనిర్మాణ సంస్థ అధికారులతో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులు, ఇళ్ల మంజూరైనప్పటికీ నిర్మాణాలు చేపట్టని వారి వివరాలు, అందుకు గల కారణాలు వంటి తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షి ంచారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని



విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా వాటిని అధిగమించేలా క్షేత్రస్థా యిలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఇసుక, సిమెంట్, ఇతర నిర్మాణ సామగ్రి కొరత లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లించి, నిర్మాణం ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు సమన్వయంతో పని చేసి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆయన కోరారు. వివిధ స్థాయిలలో ఉన్న ఇళ్లను తదుపరి దశకు తీసుకెళ్లాలేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు సాంకేతిక సూచనలు అందించడంతో పాటు నిర్మాణ సామగ్రి లభ్యత, నిధుల విడుదల, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నిర్మాణాల పురోగతిని నిరంతరం సమీక్షి స్తూ నిర్దేశిత గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వీవీ వరలక్షి ్మ(మానకొండూర్), పి.అనిత (శంకరపట్నం), ఎన్.ఆర్.మ ల్లోత్ర(తిమ్మాపూర్), ఏ.శ్రీనివాస్ రెడ్డి (గన్నేరువరం), కె.ప్రవీణ్ (బెజ్జంకి), వై.శశికళ(ఇల్లంతకుంట), హౌసింగ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు పి.శ్రీలత, ముజాఫరుద్దీన్, అధికారులు టీఆర్ ప్రవీణ్ కుమార్, ఎస్.వెంకటరమణ, ఏ.కృష్ణప్రసాద్, ఆర్ అజయ్ కుమార్, ఊర్మిళ, ఖాజా ముజహీర్ అలీ, ఏ.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తం ద్వారా రైతు భరోసా నిధుల విడుదల

కొడిమ్యాలలో రైతు నేస్తం కార్యక్రమం..

రైతు భరోసా నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారం వీక్షణ

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండలంలోని పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్షంగా వీక్షి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడిపల్లి సత్యం పూడూరు రైతు వేదికలో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతు భరోసా నిధులు రైతులకు ఆర్థికంగా అండగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగభూషన్ రెడ్డి, పూడూరు సర్పంచ్ ఎగుర్ల మల్లేశం, కొడిమ్యాల సర్పంచ్ జీవన్ రెడ్డి, పూడూరు ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కె. రాజేష్, రామకిష్టాపూర్ సర్పంచ్ నేరెళ్ల మహేష్, పూడూరు, గౌరాపూర్ ఉపసర్పంచులు, వివిధ గ్రామాల రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఆసక్తిగా వీక్షి ంచి, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన



ప్రద్యుమ్న సేవలు శ్లాఘనీయం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

పదవీ విరమణ సభలో ఎమ్మెల్యే కవ్వంపల్లిపదవీ విరమణ పొందిన జిల్లా విద్య, శిక్షణ సంస్థ (డైట్) లెక్చరర్ ప్రద్యుమ్న విద్యారంగానికి అందించిన సేవలు ప్రశంసనీయమని, ఆయన సుదీర్ఘ అనుభవం భావితరాల ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని డైట్ లో నిర్వహించిన ప్రద్యుమ్న పదవీ విరమణ వీడ్కోలు సభకు ఆయన



ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రద్యుమ్న తన అనుభవాన్ని, విజ్ఞానాన్ని రానున్న రోజుల్లో కూడా విద్యారంగ అభివృద్ధికి వినియోగించాలని ఆకాంక్షి ంచారు. యువ ఉపాధ్యాయులు ఆయన సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలను కూడా అందించాలని సూచించారు.ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి పునాదిగా నిలుస్తుందని, ఆ బాధ్యతను ప్రద్యుమ్న అంకితభావంతో నిర్వహించారని ఎమ్మెల్యే కొనియాడారు. ఉపాధ్యాయుల శిక్షణలో నాణ్యత పెంపొందించడంతో పాటు విద్యాబోధనలో విలువలు, క్రమశిక్షణకు ఆయన పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ప్రద్యుమ్న ఆరోగ్యంగా, ఆనందంగా పదవీ విరమణ జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షి స్తూ, ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రద్యుమ్నను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, డైట్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ప్రజాప్రతినిధులు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలి

సివిల్స్ రైట్స్ డే లో సర్పంచ్ గూళ్ల రజిత

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామం లో మంగళవారం రోజున పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గూళ్ళ రజిత రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల వారి హక్కుల పరిరక్షణకు, వివక్షతను రూపుమాపి ప్రజల్లో అవగాహన కల్పించడానికి భారతదేశంలో పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహిస్తున్నారు.కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ సమానమే అనే భావనను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని ఆర్టికల్ 17 లో పొందుపరిచిన హక్కులుకుల వివక్ష లేదా పౌర హక్కులకు భంగం వాటిల్లే సంఘటనలు జరగకుండా, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని అన్నారు.కులమతాలకు అతీతంగా అందరూ సమానమేనని, అంటరానితనం సామాజిక నేరమని చాటిచెబుతూ గ్రామ ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందించాలి, అలాగే కుల,మత వర్గ లింగ భేదాలు చూపించకుండా అందరూ సమానమనే భావనతో జీవించాలని, ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మన జిల్లా కలెక్టర్, మండలం నుంచి వచ్చిన ప్రతి ఒక్క అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎంపీఓ కిరణ్, జీపీఓ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంపత్, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం రాజయ్య, గర్ల్స్ హాస్టల్ వార్డెన్ చిగురుమామిడి మహేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోయిని విజయ , గ్రామ ప్రజలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



మండల నాయీ బ్రాహ్మణ సేవ సంఘం ఎన్నికలు

మండల అధ్యక్షుడు నడిగోట్టు క్రాంతి, ..

మండల ప్రధాన కార్యదర్శిగా రాజేశం

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల నాయీబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మానకొండూరు మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా నడి గొట్టు క్రాంతి నాయి (మానకొండూర్), మండల ప్రధాన కార్యదర్శిగా తిప్పబత్తిని రాజేశం నాయీ(ఊటూర్) గెలుపొందినట్లు మంగళవారం తెలిపారు. మానకొండూర్ మండల కేంద్రంలో నిర్వహించిన



నాయి బ్రాహ్మణ ఎన్నికలకు జిల్లా అధ్యక్షుడు నీలం ముండయ్యనాయి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్వహించిన ఎన్నికల్లో నడిగోట్టు క్రాంతి 29 ఓట్ల మెజార్టీతో, మండల ప్రధాన కార్యదర్శి తిప్ప బత్తిని రాజేశం నాయి 12 ఓట్ల మెజార్టీతో గెలుపొందారని జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య నాయి తెలిపారు. మా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్యకు, మండల నాయి బ్రాహ్మణులకు, జిల్లా నాయకులకు నూతన మండల అధ్యక్షుడు క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శి రాజేశం కృతజ్ఞ తలు తెలిపారు. సేవసంఘ సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్ నాయి,జిల్లా గౌరవ అధ్యక్షులు బొదుర్తి లక్ష్మ ణ్ కుమార్ నాయి,జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి అంబదాసు నాయి,నడిగొట్టు కనకయ్య నాయి ,జిల్లా కార్యదర్శి నిలిగొండ సదానందం నాయి,జిల్లా సహాయ కార్యదర్శి నడిగొట్టు శ్రీనివాస్ నాయి,శంకరపట్నం మండల అధ్యక్షులు తిప్పాబత్తిని నారాయణ నాయి ,ప్రధాన కార్యదర్శి దుబ్బాక మహేష్ నాయి పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో బాధితుల కుటుంబాలకు ఎమ్మెల్యే,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి పరామర్శ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:::

జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజంగి నంద య్యలు పర్యటించి పలువురు బాధితులను, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త సురేష్ ,అన్న ఇటీవల మరణించగా,వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన కట్లకుంట భూమరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు.అలాగే,మరో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కోడిపల్లి రాములును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని ఆడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ వనిత గంగారెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు ములనవు మహేష్,సాగర్,రంజిత్, ప్రేమ్ కుమార్,సురేష్, రాజేందర్, అంజి,రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లక్ష్యం: వొడితల ప్రణవ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలైన లబ్ధిదారులకు సంక్షేమం, అభివృద్ధిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అనారోగ్యం, ఇతర ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆసుపత్రుల పాలైన 82 మంది నిరుపేద లబ్ధిదారులకు, రూ. 30 లక్షల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కొండంత అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది పేద ప్రజల ప్రాణాలను కాపాడే ఒక గొప్ప సంజీవని అని, హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా, కేవలం అర్హతే ప్రామాణికంగా సుమారు 10 కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టాం అని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సాయం అందేలా చూస్తాం అని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకంలోనూ పూర్తి పారదర్శకతను పాటిస్తున్నాం అని, దళారీ వ్యవస్థకు తావులేకుండా లబ్ధిదారులకు నేరుగా ఫలాలు అందుతున్నాయని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు మరో తీపి కబురు ఏమిటంటే... సొంత ఇల్లు లేని పేదల కల సాకారం చేసేందుకు, త్వరలోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు మంజూరు చేయబోతున్నమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం అని, ఇదే సమయంలో ఒక విషయాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నానని... ప్రజా ప్రభుత్వంలో అవినీతికి అస్సలు తావులేదని, ఈ సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్ల లేదా సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు విషయంలో ఎవరైనా లబ్ధిదారుల నుండి ఆశించి డబ్బులు వసూలు చేయాలని చూస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని, అవినీతి అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా, ఏ పదవిలో ఉన్నవారైనా సరే వెనకాడకుండా సస్పెండ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాం అని అన్నారు. నిరుపేదల సొమ్మును ఆశించే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ దేవి, జిల్లా కార్యదర్శి అధికార ప్రతినిధి నెరేళ్ల మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సాయిని రవి, దేశిని కోటి, పోనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, సందమల్ల బాబు, పరాశురామ్ రావు, తిరుపతి రెడ్డి, లంకదాసరి లావణ్య, తోట స్వప్న, పిడుగు భాగ్య, మొడం పద్మ, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్ రావు, పూదరి రేణుక శివ కుమార్, చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పుల్ల రాధిక, వాసాల రామస్వామి, అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఉద్యోగ కాలములో అందించిన సేవలు అభినందనీయం

జిల్లా విద్యాధికారి.

వీణవంక, ప్రభాత వార్త:

ఉద్యోగ పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి తన ఉద్యోగ కాలములో అందించిన సేవలు అభినందనీయమని జిల్లా విద్యాధికారి ఎన్.ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయునిగా పదవి విరమణ పొందిన పులి అశోక్ రెడ్డి దంపతులకు అదే పాఠశాలలో సన్మాన సభ జరిగింది.దీనికి గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్ర ప్రసాద్,జిల్లా విద్యాధికారి ఎన్.ప్రశాంత్ రెడ్డి,మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి,సెక్టారియల్ అధికారి కర్ర అశోక్ రెడ్డి తో ఉపాధ్యా సంఘాల నేతలు,సహచర ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రమోళి , ఉపాధ్యాయులు,కార్యక్రమ నిర్వాహకుడు ఉపాధ్యాయుడు వెంకట్రాజం లు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఎక్కడ..?

మూడు బడ్జెట్లు ముగిసినా ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి..?.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండల కల్యాణలక్ష్మి 2 చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా కల్పించిన కల్యాణలక్ష్మి 2, గర్భిణీలకు అండగా నిలిచిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రైతులకు రైతుబంధు వంటి సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే



ఆదర్శంగా నిలిచిందన్నారు. కల్యాణలక్ష్మి 2 చెక్కులు పంపిణీ చేస్తుంటే, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం చెక్కులతో పాటు తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యూరియా పంపిణీలో యాప్ పేరుతో అమలు చేస్తున్న విధానాలు రైతులకు మరిన్ని ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవసరం ఎంత కీలకమో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కాళేశ్వరం ద్వారా నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లు, ప్రాజెక్టులు నింపితే కరువు పరిస్థితులు తలెత్తేవి కాదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి విలువ ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనే ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా రైతులకు మూడు విడతల రైతుబంధు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో గొప్పగా ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరోసారి అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండలం సీనియర్ తీళ్ళి పార్టీ నాయకులు తక్కెళ్లపల్లి సత్యనారాయణ, ఇంద్రసేనా రెడ్డి, శితిదిళీ చెర్మన్ సంపత్ రావు, 2 కార్పొరేషన్ మాజీ చెర్మన్ బండ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీలు లక్ష్మణ్ రావు, నవీన్ కమలాపూర్ మండల సర్పంచ్ లు, బీఆరెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



బీజేపీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా ఎన్నికైన బచ్చు శివకుమార్‌కు ఘన సన్మానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన బచ్చు శివకుమార్ (శివన్న) ఇటీవల భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బచ్చు శివకుమార్‌కు



శాలువాలు కప్పి, పూలమాలలు వేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణ, సేవా దృక్పథాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించిందని నాయకులు అన్నారు.బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, హిందూ దేవాలయాల పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాల అభివృద్ధి, పార్టీ బలోపేతానికి బచ్చు శివకుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎండోమెంట్ విభాగానికి సంబంధించిన అంశాల్లో ఆయన అనుభవం పార్టీకి మరింత ఉపయోగపడుతుందని, జిల్లాలోని దేవాలయాల అభివృద్ధి, భక్తుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బచ్చు శివకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ఎండోమెంట్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. దేవాలయాల పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారం, భక్తుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, బచ్చు శివకుమార్ నియామకం జమ్మికుంట పట్టణానికే గర్వకారణమని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా ధార్మిక, సామాజిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, టంగుటూరి రాజ్‌కుమార్, సంపెల్లి సంపత్‌రావు, పొనగంటి రవికుమార్ , (పీజేఆర్), కొండ్ల నగేష్ , కడెం సతీష్ ,యాంసాని సమ్మయ్య, సిరియాల విజయ్‌కుమార్, శ్రీనివాస్, మల్లికార్జున్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బచ్చు శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ బలోపేతం – ధార్మిక సేవే లక్ష్యం"ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన బచ్చు శివకుమార్ పార్టీ ఆశయాల సాధనతో పాటు దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తారని నాయకులు ఆకాంక్షించారు. ఈ నియామకం పట్ల జమ్మికుంట పట్టణ బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక...

కమలాపూర్: ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లాలో భౌతిక శాస్త్ర బోధనను మరింత పటిష్టం చేయడం, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచడం లక్ష్యంగా పనిచేస్తున్న ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2026 నుంచి 2028 వరకు రెండేళ్ల కాలానికి ఈ కమిటీ బాధ్యతలు నిర్వర్తించనుంది. అధ్యక్షుడిగా జడ్పీహెచ్ఎస్ వరికోల్‌కు చెందిన ఎ. భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా జడ్పీహెచ్ఎస్ అంబాలకు చెందిన ఏ. నరసింహారెడ్డి ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా పి. సదానందం, వి. మొగిలి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బి. సోమయ్య, కోశాధికారిగా పి. సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. ముఖ్య సలహాదారులుగా దొంతుల శ్రీనివాస్, కె. శశి కళాధర్, సంయుక్త కార్యదర్శులుగా జి. ప్రదీప్ కుమార్, శ్రీనివాస్, మహిళా ప్రతినిధులుగా బి. అనిత, పి. రేఖా దేవి ఎన్నికయ్యారు.విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచడం, ల్యాబ్‌లను బలోపేతం చేయడం ప్రయోగాత్మక విజ్ఞానాన్ని పెంపొందించడం, ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ ఇవ్వడం తమ ప్రధాన ఎజెండా అని నూతన కార్యవర్గం ప్రకటించింది.





పోలీసుల సేవలు వెలకట్టలేనివి

అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



పోలీసుల సేవలు వెలకట్టలేనివి అని రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో మూడు దశాబ్దాలపాటు ప్రజాసేవలో విశిష్ట సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఎసఐలు ఠాకూర్ సహదేవ్ సింగ్, మహమ్మద్ అహ్మదుల్లా, మేకల మహేందర్ రెడ్డి, ఏఎసఐలు బోయ శ్రీనివాస్, మహమ్మద్ అమానుల్లా, ఏఆర్ ఎస్ ఐ పి వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ బొట్ల చేరాలులను అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె శ్రీనివాస్ పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ, 3 దశాబ్దాలకు పైగా పోలీసు శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో సేవలందించిన సహోద్యోగులు ఈ రోజు తమ ఉద్యోగ జీవితానికి వీడ్కోలు పలుకుతున్నారని తెలిపారు. పోలీసు ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని, ప్రజల భద్రత కోసం వ్యక్తిగత సుఖాలు, కుటుంబ సమయాన్ని సైతం త్యాగం చేస్తూ నిర్వర్తించే గొప్ప బాధ్యత అని అన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజల రక్షణ కోసం అందించిన సేవలు పోలీసు శాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అనుభవం, క్రమశిక్షణ, సేవాభావం యువ పోలీసు సిబ్బందికి ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. విధి నిర్వహణలో సంపాదించిన గౌరవం, ప్రజల విశ్వాసం, మంచి పేరు జీవితంలో అత్యంత విలువైన సంపద అని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి ఆరంభమని పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, అనుభవాన్ని సమాజానికి మార్గదర్శకంగా అందించాలని ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ తరఫున ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారు చేసిన సేవలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. పదవీ విరమణ అనంతర జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ కె శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ రమేష్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ గోపి, ఆర్ ఐలు దామోదర్, శేఖర్, పెద్దన్న, రమేష్, సీపీఓ సూపరింటెండెంట్లు ఇంద్రసేనారెడ్డి, మనోజ్ కుమార్, సందీప్, సంధ్య, సీసీ హరీష్, ఆర్ ఎస్ ఐలు వెంకట్, సరిత, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 లోపు వేతనాలు పెంచకుంటే మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి:

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వం కోడిగుడ్లను సరఫరా చేసే వరకు విద్యార్థులకు అందించలేమని, ఆగస్టు 15 లోపు మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచకుంటే ఆ రోజు నుండి సమ్మెకు వెళ్తామని మధ్యాహ్న భోజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెద్దపల్లి కలెక్టరేట్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న కార్మికులు 24 సంవత్సరాలుగా శ్రమ, ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కోడిగుడ్డుకు ప్రభుత్వం ఆరు రూపాయలు మాత్రమే ఇస్తుంటే, మార్కెట్లో ఏడు నుండి ఎనిమిది రూపాయల ధర ఉందని తెలిపారు. అధికారులు మాత్రం మూడు కోడిగుడ్లను కచ్చితంగా ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల తరహాలోనే పాఠశాలలకు కూడా ప్రభుత్వమే కోడిగుడ్లను, గ్యాస్ సిలిండర్లను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సత్యసాయి ట్రస్ట్ ద్వారా అందిస్తున్న రాగి జావ తయారీకి కేవలం 25 పైసలు కేటాయించారని, వంద మంది విద్యార్థులు ఉన్నచోట వచ్చే 25 రూపాయలతో గ్యాస్ ఖర్చు కూడా రాదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అల్పాహారం ప్రారంభించి నెలకు 2,000 రూపాయల వేతనం ఇస్తామని చెప్పిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే దాన్ని ఎత్తివేసిందని విమర్శించారు. ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు 10,000 రూపాయల వేతనం ఇస్తామని, మెస్ చార్జీలు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పాఠశాలల్లో కిచెన్ షెడ్లు, వంట పాత్రలు కల్పించకుండా కేవలం గాలి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లను ఉంచారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని, నిత్యావసర వస్తువులు, గ్యాస్, కోడిగుడ్లు, కూరగాయలను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. కుక్ కం హెల్పర్ గా గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని, స్వచ్ఛంద సంస్థల సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తిపిరిశెట్టి లావణ్య, లంక విజయ, పాఠకుల కళావతి, నేటి రాధమ్మ, ఎండి జుబేదా, పిడుగు గట్టయ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.

.. అంతర్గాం, ప్రభాత వార్త :

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి, రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠా గూర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళ వారం అ పొట్యాల గ్రామాన్ని సందర్శించి ప్రజలకు ఓటరు జాబితా సవరణ పై అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు ఓటు హక్కు ఉన్నవారితో పాటు 18 ఏళ్ళు నిండిన వారంతా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు చేసుకునే వారు సంబంధిత అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు హక్కు చాలా విలువైనదని ప్రజలు ఓటు విషయంలో ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. కార్యక్రమం లో స్థానిక అంతర్గాం తహసీల్దార్ పడాల ప్రసాద్ రావు, సర్పంచ్ జాడి లోకేష్, పూదరి సత్తయ్య గౌడ్, గంగాధరి రమేష్ గౌడ్,మాజీ సర్పంచ్ వేల్పుల సాంబయ్య,శ్రీహరి,రాజు, అక్షయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన 6 వాహనాల బహిరంగ వేలం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన 6 వాహనాల బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆబ్కారీ ఇన్స్పెక్టర్ మంగళవారం తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన 6 వాహనాలను 46(2) తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ చట్టం 1968, 13(2) సెక్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ యాక్ట్ 1995 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జప్తు చేశారు.

ఈ 6 జప్తు చేసిన వాహనాలను కరీంనగర్ డివిజన్ ఆబ్కారీ డిప్యూటీ కమీషనర్ ఆదేశాల అనుసారం ఈ నెల 2న ఉదయం 11:00 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ బండారికుంట పెద్దపల్లి వద్ద బహిరంగ వేలం వేయనున్నట్లు ఆబ్కారీ ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ఆసక్తిగల వ్యక్తులు అదే రోజు ఉదయం 9:00 గంటల నుండి 10:00 గంటల వరకు ధరావత్తు డబ్బును డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని ఆబ్కారీ ఇన్స్పెక్టర్ సూచించారు.

బహిరంగ వేలం ఉదయం 11:00 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి పెద్దపల్లి సమక్షంలో నిర్వహించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఆసక్తిగల వ్యక్తులు కార్యాలయ పని వేళల్లో మద్య నిషేధ ఆబ్కారీ ఇన్స్పెక్టర్ కార్యాలయం పెద్దపల్లి నందు సంప్రదించవచ్చని స్పష్టం చేశారు.



శేష జీవితం కుటుంబంతో ఆనందంగా గడపాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

40 సంవత్సరాల పాటు వివిధ ప్రభుత్వ సంస్థల్లో పనిచేసి హౌసింగ్ కార్పొరేషన్‌లో ఉద్యోగ విరమణ పొందిన వడ్డూరి పరమాచారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని పెద్దపల్లి జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ పిడి జి.రాజేశ్వర్ అన్నారు. మంగళవారం రోజున పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి పెద్దపల్లి డివిజన్లో డివిజన్ ఇంజనీర్‌గా విశిష్ట సేవలందించి, వివాదారహితుడిగా సేవలందించి, తన తోటి సిబ్బందితో కుటుంబ సభ్యునిగా ఉంటూ విశిష్ట సేవలు అందించారని వారి సేవలు మరువలేనివని వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం మంథని డివిజనల్ ఇంజనీర్ దస్తగిర్, అసిస్టెంట్ మేనేజర్ శివకుమార్ లు మాట్లాడుతూ పనే దైవంగా భావించి 40 సంవత్సరాల పాటు పలు ప్రభుత్వ సంస్థల్లో విశిష్ట సేవలు అందించారని, పనే దైవంగా భావించి పదవీ విరమణ పొందుతున్న డివిజనల్ ఇంజనీర్ వడ్డూరి పరమాచారి కు శుభాకాంక్షలు తెలుపుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని అన్నారు. అనంతరం వడ్డూరి పరమాచారి దంపతులను తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ఏఈలు సిబ్బందితోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణీలకు నాణ్యమైన వైద్యసేవలు అందడం అత్యవసరం



పెద్దపల్లి, ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి గర్భిణీకి నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉండటం అత్యవసరమని గోషామహల్ ఎమ్మెల్యే టైగర్ రాజాసింగ్ అన్నారు. విశ్వహిందూ పరిషత్ సారధ్యంలోని విశ్వహిత సేవా ట్రస్ట్, ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రసూతి సేవలు (డెలివరీ) సదుపాయాన్ని అందించే ప్రచార పోస్టరును ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ప్రజలకు ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ తీసుకున్న నిర్ణయం గొప్పవరమని ఆనందం వ్యక్తం చేశారు. వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా విశ్వహితసేవ ట్రస్ట్, ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ ఉచిత ప్రసూతి సేవలను అందిస్తాయని తెలిపారు. అత్యంత ఖరీదుతో కూడిన డెలివరీ ప్రక్రియను పూర్తి ఉచితంగా అందించనున్నట్లు వివరించారు. అదేవిధంగా పుట్టిన శిశువు ఆరోగ్య పరిరక్షణకు సైతం ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. వైద్యసేవలు కావాల్సిన గర్భిణీ స్త్రీలు 9492202108 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చునని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో విశ్వహిందూ పరిషత్ నేతలు, ట్రస్ట్ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ శ్రీరామ్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, కరీంనగర్ డాక్టర్ ఉమా శ్రీ ప్రోగ్రాం అధికారి ఎన్సి డి (ప్రాజెక్ట్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీం), డాక్టర్ సన జువేరియా (పిఓ, ఎం. సి.హెచ్) తో కలిసి చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా అన్ని రికార్డులు తనిఖీ నిర్వహించారు. పల్స్ పోలియో కార్యక్రమం అమలును పరిశీలించడం జరిగినది, సీజనల్ వ్యాధుల సందర్భంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విజయవంతం కొరకు తదనగుణంగా తగు సూచనలు చేశారు. డాక్టర్ కీర్తన వైద్యాధికారులు, జి శ్రీదేవి పర్యవేక్షకురాలు (స్త్రీ), జాకీర్ హుస్సేన్ (మగ) పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష

చేపట్టిన చైర్ పర్సన్ సరిత

చొప్పదండిప్రభాతవార్త:



చొప్పదండి పట్టణం లో చేపడుతున్న రోడ్డు అభివృద్ధి పనులపై మంగళవారం చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చేపడుతున్న పనులు, వాటి పురోగతి, తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డి ఇ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్

చొప్పదండి,ప్రభాతవార్త:

ఎస్ఎఫ్ఐ చొప్పదండ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల, నట్రాన్ కొండా ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి ప్రధానంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీసం మరుగుదొడ్లు సరిగలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సరిపడా ఉపాధ్యాయులు కూడా సరిగా లేవని సర్వేలో తెలుసుకన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల సమస్యల పైన పోరాటాలు చేస్తామని తెలియజేషారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సర్వేలో మండల అధ్యక్ష కార్యదర్శులు శివ నిఖిల్, మణికంఠ, అరుణ్, జాన్ సన్, శ్రీశాంత్, సిద్ధార్థ, నితిన్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలో మంగళవారం సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని పనుల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు, ఈ సందర్భంగామండల పరిషత్ సమీపంలో రూ 18 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సత్యం శంకుస్థాపన చేశారు, అంతేకాకుండా తాటిపల్లి, లంబాడి పల్లి ,మానాల, తక్కలపల్లి, గొల్లపల్లి, మద్దుట్ల, రాంపూర్ గ్రామాల్లో నిర్మించ నున్న మహిళా సమాఖ్య భవనాలకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు, ఇటీవల భవనం పై నుండి పడి గాయపడ్డ కాంగ్రెస్ నాయకులు ఎం ,డీ , ఇమామ్ ను ఎమ్మెల్యే సత్యం పరామర్శించి రూ, 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు,ఆయనతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు,

కొండగట్టు అంజన్నకు అగ్గిపెట్టెలో ఇమిడే పట్టు శాలువా కానుక

మల్యాల/ ప్రభాతవార్త



సిరిసిల్ల జిల్లాకు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ తన వృత్తి నైపుణ్యతతో అగ్గిపెట్టెలు సూక్ష్మమైన పట్టు శాలువాను తయారుచేసి మంగళవారం ప్రముఖ పుణ్యక్షేతం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కానుకగా అందజేశారు, ఈ సందర్భంగా ఆయన ఎంతో పట్టుదలతో అద్భుతంగా తయారుచేసిన ఈ పట్టు శాలువా ను స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ అధికారులకు అందజేశారు, కాగా, హరిప్రసాద్ కు ఆలయ అర్చకులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు

మహిళ సంఘ భవనానికి సర్పంచ్ భూదానం

రామడుగు, ప్రభాతవార్త :

మండలం లోని గుండి గ్రామం లో మహిళా సంఘము భవనం కట్టడానికి భూమి లేకపోతే గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం భవనం కొరకు తన సొంత భూమిని ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు.మంగళవారం నాడు మహిళా సంఘ సభ్యులు, పాలకవర్గం సమక్షంలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఫిరోజ్, ఎపియం జ్యోతి.కార్యదర్శి జనార్దన్, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



చొప్పదండి వార్త



ఘనంగా పస్కా బీరయ్య ఉత్సవాలు

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి లో ఘనంగా పస్కా బీరయ్య నిర్వహించారు. అక్కల మహంకాళి తమ్ముడు బీరయ్య కామర్తి కీ పూజలు చేసారు ఈ కార్యక్రమం లో పెద్దకుర్మా గుంటి రాజయ్య కురుమ సంఘం అధ్యక్షులు పెద్ది బక్కయ్య ఉపాధ్యక్షులు బండారి రాజేశం మాజీ కురుమ సంఘ అధ్యక్షులు గుంటి ఎల్లయ్య గేరే మెంబెర్స్ పెద్ది శంకర్, ఇరుమాండ్ల లచ్చయ్య, గుంటి రాజు, పెద్ది రాములు, కచ్చు శ్రీనివాస్ కురుమ సంఘం యూత్ అధ్యక్షులు జిట్టా కుమార్, వార్డు కౌన్సిలర్స్ రాజన్నల రాజు, జిట్టా మంగ కుల నాయకులు పెద్ది ఆశలు, భైర తిరుపతి, బండారి శ్రీను, పెద్ది అంజయ్య, రాజన్నల తిరుపతి, లింగయ్య, బండారి అనిల్, భైర కనుకయ్య, ఓదెలు, తిరుపతి, సతీష్, రాజు, కుల పెద్దలు, కురుమ సంఘం ప్రభుత్వ ఉద్యోగలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన పాంచజన్య కార్యక్రమాలు

తెలంగాణ రక్షణ సేన లో చేరికలు

నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యం లో పాంచజన్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా మంగళవారంతెలంగాణ రక్షణ సేన చొప్పదండి మండల మైనారిటీ నాయకులు యం డి బసీర్ అధ్వర్యంలో సోమవారం చోప్పదండి పట్టణంలో చేరికలు జరిగాయి.ముఖ్య అతిధిగా చోప్పదండి నియోజకవర్గ ఇంచార్జి మ్యాకల తిరుపతి సమక్షంలో కైపు, చందు, శివ, జగదీశ్, రాజేష్, కాలీద్, అజీమ్, అదిల్, లడ్డు, మేరాజ్, అస్లాం, పారుఖ్ లు చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించిన పంచజన్య కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకవేళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిట్టల సత్తన్న, రాకేశ్ రేడ్డి పాల్గొన్నారు.

రైతు భరోసా నిధుల విడుదల వీక్షించిన రైతులు

చొప్పదండి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం 2026 పంటకాలం వ్యవసాయ పెట్టుబడికి ఆసరగా రైతు భరోసా నిధుల విడుదల కార్యాక్రమం హైదరాబాద్ లొని శిల్పాకలా వేదిక నుంచి తెలంగాణా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారంకు చొప్పదండి రైతు వేదిక లో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ చైర్మెన్ వడ్లూరి సరిత, మండల స్పెషల్ ఆఫీసర్ తిరుపతిరావు, ఎం ఎ ఒ చొప్పదండి మమత, ఎంపీడీఓ వేణుగోపాల్, ఎంపీవో రాజగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొని, మండలంలోని చొప్పదండి, గుమ్లాపూర్, ఆర్ణకొండ రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసారం ద్వార రైతులు వీక్షి ంచారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండేలా కృషి చేస్తాం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త.

.వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ నాల్గవ వార్షిక ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం మంగళవారం స్థానిక ఇన్ కేబుల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని బాధ్యతలు అప్పగించారు. అధ్యక్షుడిగా కొలిపాక నర్సయ్య, జనరల్ సెక్రటరీగా ఈసంపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా తోట శేఖర్ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ అనంతుల శివప్రసాద్, రీజినల్ చైర్‌పర్సన్ మారం కుమార్, జోనల్ చైర్‌పర్సన్ కటకం శ్రీనివాస్, ప్రోగ్రాం చైర్‌పర్సన్ తీగల వెంకటేశ్వరరావు, వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బచ్చు వంశీకృష్ణ, కార్యదర్శి కొమ్ము నటరాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ గత మూడు సంవత్సరాలుగా నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నాల్గవ సంవత్సరంలోకి అడుగుపెట్టడం అభినందనీయమన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు 50 ఉచిత



వైద్య శిబిరాలు, 5 కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, 50 మంది పేద రోగులకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు.అలాగే యోగా శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోస్కుల రవి, పశువుల అంజి నరేందర్, తోట ఆంజనేయులు, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలో పల్స్ పోలియో విజయవంతం

చందుర్తి / ప్రభాతవార్త

జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని, లక్ష్యాన్ని మించి పోలియో చుక్కల కార్యక్రమం ముందుకు సాగిందని జిల్లా వైద్యాధికారిని (డిఎంహెచ్వో) ఏంజెలా ఆల్ఫ్రెడ్ అన్నారు, చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 393 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి 41,167 చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు, ఈనెల 28 వ తేదీన పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించగా 29, 30 తేదీల్లో తప్పిపోయిన వారికి ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు, జిల్లాలో జాతర, దేవాలయ ప్రాంతంలో భక్తులు, ఇటుక బట్టీలు, ఇంటి నిర్మాణాలు వద్ద చిన్నారులకు పోలే చుక్కలు వేయడంతో వీటి సంఖ్య 45 వేల వరకు చేరిందన్నారు, తద్వారా 103 శాతం పోలియో చుక్కల కార్యక్రమం జరిగినట్లు ఆమె తెలిపారు, జిల్లాలో క్యాన్సర్ వ్యాధులు రాకుండగా ముందస్తుగా 14 సంవత్సరాల లోపు చిన్నారుల టికాలు వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం 75 పూర్తయిందని రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు, వర్షాకాలంలో విష జ్వరాలు అంటువ్యాధులు ప్రబలకుండా డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో డిఐఓ సంపత్, వైద్యాధికారి వేణుగోపాల్, ఆయుర్వేదిక్ వైద్యాధికారిని కృష్ణవేణి, సిహెచ్ఓ శశికళ, హెచ్ ఇ ఓ ఆంజనేయులు సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు కల్పించకపోతే మరెన్ని ప్రాణాలు బలికావాలి

ప్రభాతవార్త కోనరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర వైద్య సదుపాయాల కొరత మరోసారి చర్చనీయాంశంగా మారింది. పీహెచ్‌సీలో తగిన ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడం, 108 అంబులెన్స్‌లో కూడా ఆక్సిజన్ సదుపాయం లేకపోవడం వల్లే మండల కేంద్రానికి చెందిన బొల్లె ప్రశాంత్ (40) మృతి చెందాడని ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం, చెప్పుల దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ప్రశాంత్ మంగళవారం మధ్యాహ్నం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు వెంటనే కోనరావుపేట పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యుడు డాక్టర్ సురేష్, సిబ్బంది సీపీఆర్ (దిశిళి) చేస్తూ ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన స్థాయిలో ఆక్సిజన్ అందుబాటులో లేకపోయిందని ఆరోపించారు.అంతేకాకుండా, రోగిని మెరుగైన వైద్యం కోసం తరలించేందుకు ఉపయోగించిన 108 అంబులెన్స్‌లో కూడా ఆక్సిజన్ సదుపాయం లేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీంతో విలువైన సమయం వృథా అయిందని, సుమారు అరగంటపాటు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించి ప్రశాంత్ మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబానికి ఏకైక ఆధారంగా ఉన్న ప్రశాంత్ మృతితో ఆయన భార్య, ఇద్దరు చిన్న కుమార్తెలు దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు, "ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆక్సిజన్ కూడా లేకపోతే ప్రజల ప్రాణాలకు భరోసా ఎక్కడ? అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడాల్సిన 108 అంబులెన్స్‌లోనే ప్రాథమిక వైద్య సదుపాయాలు లేకపోతే ప్రజలు ఎవరిని నమ్మాలి?" అని ప్రశ్నించారు. కోనరావుపేట పీహెచ్‌సీలో నిరంతరం ఆక్సిజన్, అత్యవసర వైద్య పరికరాలు, పూర్తిస్థాయి సిబ్బంది, అన్ని సదుపాయాలు కలిగిన అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి అన్ని విధాలుగా ఆదుకోవాలని, అలాగే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి కోనరావుపేట పీహెచ్‌సీలో వైద్య వసతుల లోపాలను వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

భవన నిర్మాణ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి

ఎల్లారెడ్డి ప్రభాత వార్త

కోనరావుపేట తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించారు. జీఓ నెం.12ను వెంటనే రద్దు చేసి, సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు అందించాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీఎస్సీ సంస్థ నిర్వహిస్తున్న హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేసి కార్మికులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. సహజ మరణ పరిహారాన్ని ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రెన్యువల్ కాని లేబర్ కార్డులను తక్షణమే పునరుద్ధరించాలని, పెన్షన్, స్కాలర్‌షిప్‌లు, గృహ వసతి తదితర సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సంక్షేమ నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా వారి సంక్షేమానికే వినియోగించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లాకుర్తి రాజ్, యాస శ్రీనివాస్, ఉత్తం దేనయ్య, సాట్ల భూమయ్య, ఎర్రాళ్ల చంద్రయ్య, పాక్ సత్యం, రామస్వామి, లోకుర్తి రాజు. రాములు, లక్ష్యరాణం తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేములవాడ టౌన్ ప్రభాతవార్త

మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన 41 అజెండా అంశాలను సభ ముందు ఉంచగా, సుదీర్ఘ చర్చ అనంతరం వాటన్నింటినీ ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశం ముగిసిన అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా వేములవాడ పట్టణ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని స్పష్టం చేశారు.. అలాగే రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా పట్టణంలోని అన్ని వీధి దీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఎక్కడా చీకటి లేకుండా చూడాలని విద్యుత్ విభాగం అధికారులను ఆదేశించారు. ప్రజల మౌలిక వసతుల కల్పనకు తమ కౌన్సిల్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆంజనేయస్వామికి బోగు బండారి సమర్పన

రుద్రంగి ప్రభాత వార్త :



ఈ సంవత్సరం వర్షాలు సంమృద్ధిగా కురువాలని రుద్రంగి మండలం మానాల అడవుల్లో వెలిసిన శ్రీ నీల గండి ఆంజనేయస్వామికి అడ్డాబోరండా గ్రామస్తులు మంగళవారం సిరానైవేద్యంతో బోగు బండారి సమర్పించారు. ఈ సందర్భంగా తండా సర్పంచ్ మంజులరాజు మాట్లాడుతూ నీ లగండి ఆంజనేయస్వామి ఆశీస్సులతో వర్షాలు సంమృద్ధిగా కురిసి పడి, పశు సంపదతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ బోగు బండారి సమర్పించడం జరిగిందన్నారు. ప్రతి యేడు స్వామి వారికి బోగు బండారి సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

కట్ట లింగంపేటలో సివిల్ రైట్స్ డే

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో మంగళవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో అంటారాని తనం నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, గ్రామాలలో అంటరానితనాన్ని ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు, సర్పంచ్ అవారి రమేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అంటరానితనం నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు, ఈ సందర్భంగా అంటరానితనం నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లేశం , ఉప సర్పంచ్ దశరథం, పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొనకపోవడంతో కార్యక్రమానికి ఆశించిన స్పందన లభించలేదు. ఇప్పటికైనా సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరయ్యే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

చందుర్తి / ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చందుర్తి ఎంపీడీవో రాధ అన్నారు.చందుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఎంపీడీవో మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, పాఠశాల ప్రత్యేకాధికారికి పలు సూచనలు చేశారు. విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచి గల ఆహారాన్ని అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

ఇండస్ట్రియల్ పార్కు కోసం మా భూములు తీసుకున్నారు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో మేడిపల్లి శివారులోని రామగిరిఖిల్లా అభివృద్ధి కొరకు 200 ఎకరాల భూములు ఇండస్ట్రీయల్ పార్కు కొరకు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మా గ్రామం అభివృద్ధిలో వెనుకబడి ఉంది. కావున దయచేసి గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలు అందించారు. రామగిరి ఖిల్లా రహదారి అయిన రత్నాపూర్ మన్నాల వాడ వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రత్నాపూర్ లోని సంజీవనగర్ ఆర్అండ్ బి రోడ్డు నుంచి వాగుకట్ట మీద నుంచి తులభూమయ్య పొలం మీదుగా రామగిరిఖిల్లాకు వెళ్లే రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రత్నాపూర్ గ్రామంలోని కెక్కర్ల శివ ఇంటి ముందు నుండి(పల్లె వాడ) గూడ్ల రమేష్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రైతుల పొలాలకు వెళ్లే రహదారైన పల్లె మీద నుంచి శ్రీరాంసాగర్ కాలువ మీదుగా తెట్టెకుంట నుంచి ఆర్ఎన్ని ఆఫ్ డి/83 ప్రధానకాలువ వరకు మట్టి రోడ్డు అద్వాన్నంగా మారిందని, దీనిని కంకర రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలనీ కోరారు.రాంనగర్ లో వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న లైన్ అద్వాన్నంగా మారిందని, నూతన సిసి రోడ్డు నిర్మాణం చేయించగలరని, రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో మేడిపల్లి శివారులో ఇండస్ట్రీయల్ పార్కు కొరకు 200 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో రత్నాపూర్ గ్రామ ప్రజలకు, రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రం(ఐకెపి సెంటర్) లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు ఖబరస్థాన్ కు స్థలం లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కావున దయచేసి ఐకెపి సెంటర్కు 10 ఎకరాలు, ఖబరస్థాన్ కు 10 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. రత్నాపూర్ సింగరేణి ఆర్జీ3 ప్రభావిత గ్రామం. రామగిరి ఖిల్లా పుణ్యక్షేత్రం ఈ గ్రామంలో ఉంది. రత్నాపూర్ నుంచి రామగిరిఖిల్లా వరకు ప్రధాన రహదారిలో ఇరువైపుల మొక్కలు పెంచడానికి సింగరేణి యాజమాన్యం సూచనలు/ఆదేశాలు ఇవ్వగలరనీ మనవి. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సుబిలిటి(సిఎస్ఆర్) నిధులతో హరితహారంలో మొక్కలు పెంచడం, 3 సంవత్సరాలు మెయింటనెన్స్ చేయించగలరనీ కలెక్టర్ ను కోరడం జరిగింది. రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధి పెద్దపల్లిమంథని ప్రధాన రహదారిలోని రత్నాపూర్ నాగేపల్లి క్రాస్ రోడ్డు వరకు ఆర్అండ్బి శాఖ ఆధ్వర్యంలో డబుల్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని, రత్నాపూర్ నుంచి నాగేపల్లి ఎక్స్ రోడ్డు వెళ్లే రహదారిలో ఒక వైపు సగం డ్రైనేజీ నిర్మాణం జరిగిందని, నాగేపల్లి నుంచి రత్నాపూర్ వైపు వెళ్లే రహదారిలో డ్రైనేజీ లేక మురిగి నీరుతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కావున ఆర్అండ్ బి అధికారులను/ కాంట్రాక్టర్ ను ఆదేశించి డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయించాలని కలెక్టర్ ను కోరారు. రామగిరి మండల సమైక్య భవనం కు ఐదు గుంటలు భూమి ఇవ్వగలమని, సింగరేణి ఆర్అండ్ఆర్ సైట్ లో ఈ భవనం నిర్మించాలని కోరారు.

గ్రామాలలో ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలి



రామగిరి ప్రభాతవా ర్త

గ్రామాలలో ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని ఎంపిడిఓ శైలజా రాణి అన్నారు. మంగళవారం రామగిరి మండలం ముస్త్యల గ్రామంలో తాసిల్దార్ పర్నాంది సుమన్ ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవిశంకర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శైలజ రాణి హాజరై మాట్లాడారు. కుల మత భేదాలు లేకుండా గ్రామాల్లో ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని రెండు గ్లాసుల విధానానికి స్వస్తి పలకాలని, గ్రామాలలో కుల మతాలను ప్రేరేపిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, జిపిఓ రజిత, పంచాయతీ కార్యదర్శి ఆసియా నిశాత్ , అంబేద్కర్ సంఘం నాయకులు బూడిద సమ్మయ్య ,టూ టౌన్ పోలీస్ సిబ్బంది యాకూబ్, వార్డు సభ్యులు సుందిళ్ల కనక తార, సుందిళ్ల శారద, కారోబార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన మహిళకు రూ.20వేల జరిమానా



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల శ్రీలత బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ.20వేల జరిమానా విధించినట్లు మహిళకు రూ.20వేల జరిమానా మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం దుగ్యాల శ్రీలత రూ.20వేల జరిమానా కట్టినట్లు పేర్కొన్నారు. గతంలో చట్ట నిషేధ నాటు సారాయి అమ్మినందుకుగాను శ్రీలతను సెప్టెంబర్ 11, 2025న ముత్తారం మండల తహసిల్దార్ ఎదుట లక్ష రూపాయల పూచికత్తుతో 1 సంవత్సరం కాలానికి బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఆ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ఈ నెల 20న సారాయిని అమ్ముతూ పట్టుబడగా, తనపై ఈ నెల 20న కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా చట్ట నిషేధ నాటు సారాయి తయారీ చేసిన అమ్మిన, రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సారాయిపై ఎలాంటి సమాచారం ఉన్న 8712658820 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సహాయ అధ్యాపకుడు అజ్మీరకు పిహెచ్‌డి పట్టా

రామగిరి ప్రభాతవార్త



మంథని జేఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో సహాయ అధ్యాపకునిగా పనిచేస్తున్న అజ్మీర నరహరికి హైసీయా, టాస్క్ సంయుక్తంగా, నిర్వహించిన ప్రాజెక్టు ద్రోణ 2.0లో డిగ్రీ పట్టా దక్కింది. ఇటీవలనే జెఎన్టియు హైద్రాబాద్ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా ఇట్టి పట్టాను నరహరి అందుకున్నారు. ద్రోణ 2.0తో పాటు పిహెచ్ డి పూర్తి చేసుకున్న నరహరిని మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ ప్రిన్స్ పాల్ బి విష్ణువర్ధన్, వైస్ ప్రిన్స్ పాల్ ఎం ఉదయ్ కుమార్ మంగళవారం అభినందించారు. ప్రాజెక్టు ద్రోణ 2.0 క్రింద నిర్వహించిన సాంకేతిక, కృత్రిమ మేదస్సు, వృత్తి నైపుణ్యాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పలు కోర్సులను విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు నరహరికి ఇట్టి పట్టా దప్పింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో ద్రోణ దోహదపడుతుందని నరహరి ఈ సందర్భంగా తొలిపారు. ద్రోణ 2.0తో పాటు పిహెచ్ డి పూర్తి చేసుకున్న నరహరిని కళాశాల పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి తోటి అధ్యాపకులు, కళాశాల సిబ్బంది అభినందించారు. +

సింగరేణి అధికారులకు ఘన సన్మానం



రామగిరి ప్రభాతవార్త

సింగరేణి ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 లో ఎలక్ట్రికల్ సెక్షన్ లోని హెచ్వోడిగా సుభాష్ మిశ్రా, ఎలక్ట్రిషన్ గా జి రాజమోళి పనిచేస్తున్నారు. మంగళవారం పదవి విరమణ సందర్భంగా ఓసిపి2 గని కార్మికులు పుష్పగుచ్ఛం అందజేసే శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు మాట్లాడుతూ, ఉద్యోగ అనంతరం గడిపే శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సెక్షన్ ఉద్యోగులు రాంగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సత్యం, సుబ్బారావు, సూర్య ప్రకాష్, శ్రీనివాస్, రమేష్, సమ్మయ్య, కనకయ్య, రవీందర్ తదితరులు ఉన్నారు.



రెండో రోజుకు సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు



రామగిరి ప్రభాతవార్త

రామగుండం అర్ జీ3 డివిజన్ జీఎం కార్యాలయం ఎదుట తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అధికారుల సంఘం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, అధికారుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ లభించే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని తెలిపారు.రెండో రోజు రిలే నిరాహార దీక్షల్లో కన్నెపోగు శ్రీకాంత్ (డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్-ఈ ఎం, ఏఎల్పీ), పి. రాజిరెడ్డి (డీజీఎం, ఏరియా ఎన్విరాన్మెంట్, ఆర్జీ3 జీఎంఓ), పోరల్ల వి.ఆర్. ప్రకాష్ (డీజీఎం-ఈ ఎం, పీఈ, ఓసీపీ2), గువ్వల శ్రీనివాస్ (డీజీఎం-ఈ ఎం, సీహెచ్పీ, ఓసీఎం1), పాగేటి యాదగిరి (డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్-ఈ ఎం, ఏఎల్పీ), భైరీ రమేష్ (అడిషనల్ మేనేజర్, ఓసీఎం1), రాశకట్ల రాజేశ్వరి (డిప్యూటీ మేనేజర్-ఐ టీ, ఆర్జీ3), నార్ల మహేందర్ రెడ్డి (డిప్యూటీ మేనేజర్, ఓసీపీ 2), కన్నా కిషన్ కుమార్ (డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్-మైనింగ్, ఓసీపీ2), కొండ మేఘన (జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, ఆర్జీ3), డి. ప్రవీణ్ కుమార్ (ఈఈ-ఐఈడీ, జీఎంఓ ఆర్జీ3), వై. రఘువరన్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-ఈ ఎం, ఓసీఎం1), నాగ నరసింహారావు (సీనియర్ అండర్ మేనేజర్, ఏఎల్పీ) పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి బోర్‌వెల్

ము త్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లిలోని ఎస్సీ కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి బోర్‌వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్య అన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య బోర్‌వెల్ వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ప్రాంతానికి తాగునీరు అందించడమే లక్ష్యమని తెలిపారు. కాలనీ వాసులు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను గమనించి తక్షణమే స్పందించి బోర్‌వెల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 5 వార్డు నెంబర్ మంథని రాజేశ్వరి సమ్మయ్య, మంథని రాజు, ఏకు సమ్మయ్య, అక్కపాక శంకర్, రాజు, కుమార్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి కల్పించాలి

మంథని ప్రభాతవార్త:

ఇసుక లోడింగ్ లేబర్ చేసే పని లేబర్లు కాకుండా జెసిబిలు తోని చేయిస్తున్నారని, ఉపాధి కూలిపోయిన లేబర్లకు పని కల్పించాలని ఖమ్మంపల్లి కూలీలు ఆర్డిఓ సురేష్ కు వినతి పత్రం మంగళవారం సమర్పించారు. గత 15 సంవత్సరాల నుండి మానేరు నదిలో ఇసుక లోడింగ్ లేబర్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, కొంతమంది అధికార పార్టీకి చెందిన ట్రాక్టర్ ఓనర్లు లేబర్ల స్థానంలో జెసిబి, డోజర్లతో ఇసుక తోడుకుంటూ ఉపాధిని దెబ్బతీస్తున్నారని , వారి పైన చర్యలు తీసుకుని మాకు ఉపాధి కల్పించాలని వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జంగం రమేష్, జాగిరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యం కోసం మెరుగైన వసతులు కల్పిస్తాం

.ధర్మపురి, ప్రభాతవార్త.

ధర్మపురి క్షేత్రంలో 2027 లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారని, భక్తుల సౌకర్యం కోసం మెరుగైన వసతులు కల్పిస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం తీసుకోవాల్సిన చర్యలపై ప్రైవేట్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో కలిసి గోదావరి తీరంలో మంగళవారం మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఆలయాల అభివృద్ధి మోలిక సదుపాయాల కల్పనకు ఇప్పటి వరకు ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు కేటాయించిందని,ఇందులో ధర్మపురి నియోజకవర్గానికి రూ. 117 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై కన్సల్టెన్సీ ప్రతినిధులు



పూర్తిస్థాయి నివేదిక అందజేస్తారని, ఇట్టి నివేదిక ఆధారంగా ప్రభుత్వం నుండి అదనపు నిధులు తీసుకువచ్చి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న , కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కు రవీందర్,వేముల రాజేష్, వార్డు కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్,అయ్యోరి వేణు గోపాల్,పవన్,ఒజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఐ ఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

ధర్మపురి,ప్రభాతవార్త.



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి సమావేశానికి వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ ఆర్ ఓ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని వారికి వివరించారు.ఓటర్ల నమోదు ఫారాల పంపిణీ,వాటిని ఆన్‌లైన్ చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కీలకమైనదని వివరించారు. సమావేశం అనంతరం పట్టణంలోని 35 నంబర్ గల పోలింగ్ బూత్ ను సందర్శించి,బూత్ స్థాయిలో జరుగుతున్న ఫారాల పంపిణీ, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ హరిణి, తహసిల్దార్ శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సహకార శాఖ వారోత్సవాలు



భువనగిరి రూరల్ జూన్ 30 ప్రభాతవార్త

సహకార సంఘం వారోత్సవాలలో భాగంగా జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశాల మేరకు భువనగిరి మండలం చందుపట్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘం పరిధిలోని చీమల కొండూరు పెట్రోల్ బంక్ ఆవరణలో మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో నల్ల మాస.రాములు, సంఘ సిబ్బంది మందడి.నిర్మల, కొండోజు.ఉషారాణి,గుర్రం.నాగరాజు, గుర్రం నరసింహులు, బోడ సంజీవ, గాదెరాజు సత్తయ్య,సయ్యద్ హనీఫ్, మెలుగు నరసింహా, గాదం నాగార్జున, జమ్ముల నవీన్,రేగు శేఖర్ పాల్గొన్నారు.

జిల్లాలో యూరియా కొరత లేదురైతులు ఆందోళన చెందవద్దు

ఫెర్టిలైజర్ యాప్ తో 50 వేలకు పైగా యూరియా కొనుగోలుయాప్ నుంచి రైతులు బుక్ చేసుకోవాలిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఫెర్టిలైజర్ యాప్, ఎరువుల సరఫరా తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వ్యవసాయ శాఖ ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సీజన్లో 19,513 రైతులు 60,254 సంచుల యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్నారని, తమ సమీపంలోని షాప్ ల ద్వారా 50,283 సంచులు తీసుకువెళ్లారని వెల్లడించారు. ఇంకా 9,830 సంచులు తీసుకువెళ్లాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో ఇంకా 12,292 సంచులు నిలువలు ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలోని 20 రైతు వేదికలు, అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువుల నిలువలు ఉన్నాయని స్పష్టం చేశారు. రైతులకు సహాయం చేసేందుకు అన్ని చోట్ల సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఫెర్టిలైజర్ యాప్ అప్డేట్ చేసుకోవాలని, యూరియా నిలువలు దానిలో చూపించకపోతే ఆందోళనకు గురికాకుండా దానిని రిఫ్రెష్ చేయాలని సూచించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు . అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కోరారు. కొందరు సోషల్, ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఈ సీజన్ కు సరిపడా ఎరువుల నిల్వలను జిల్లాలోనే సిద్ధంగా ఉంచాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా పోలీసులు వ్యవసాయ అధికారులు చూడాలని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అష్టల బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి...

ఎల్లారెడ్డిపేట, జూన్ 30,ప్రభాత వార్త

విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన తరగతి గదులను ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ప్రారంభించారు. జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందించి.. అభినందించారు. అలాగే ఉద్యోగ విరమణ పొందుతున్న డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయుడిని సన్మానించి.. వారి సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ విద్యాలయంలో అదనపు తరగతి గదులు పూర్తి చేయించామని తెలిపారు. ఈ విద్యాలయంలో బోధన, వసతులపై నమ్మకంతో తల్లిదండ్రులు పిల్లలను అడ్మిషన్ చేస్తున్నారని వివరించారు. 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పదో తరగతిలో ఈ పాఠశాల నుంచి చాలా మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని వెల్లడించారు.



ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వ భద్రత కల్పించాలి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇరుగురాల ఆనందం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మాజీ పోలీస్ అధికారి, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వం వెంటనే భద్రత కల్పించాలని బిఆర్ఎస్ నాయకుడు ఇరుగురాల ఆనందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ఇటీవల సోషల్ మీడియాలో వస్తున్న బెదిరింపు వ్యాఖ్యలు, అనుచిత ప్రచారం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున మాట్లాడే నాయకుల భద్రతను ప్రభుత్వం నిర్ధారించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని వెంటనే ప్రభుత్వ పరంగా భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతి నాయకుడికి రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని బిఆర్ఎస్ నాయకుడు ఆనందం స్పష్టం చేశారు.

అర్వపల్లి పీహెచ్‌సీలో బాహుబలి శిశువు జననం

4.5 కిలోల బరువుతో ఆరోగ్యవంతమైన మగ శిశువు

జాజిరెడ్డిగూడెం, జూలై 1 (ప్రభాత వార్త):

అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన గంగాదేరి శిరీష, భర్త మహేష్ కాన్పు కోసం ఆస్పత్రికి రాగా, సహజ ప్రసవం ద్వారా 4.5 కిలోల బరువుతో ఆరోగ్యవ ంతమైన మగ శిశువుకు జన్మనిచ్చింది. ఇంత బరువున్న శిశువు సహజ ప్రసవం ద్వారా జన్మించడం విశేషమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ మాట్లాడుతూ, గర్భిణులు గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు వ్యాయామం చేయడం వల్ల సహజ ప్రసవానికి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. అవసరం లేని సిజేరియన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు సురక్షిత సహజ ప్రసవ సేవలు అందుబాటులో ఉన్నాయని, గర్భిణులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రసవంలో నర్సింగ్ అధికారులు బోడ సునీత, అక్కనపల్లి మాధవి, కోమారి శైలజ సేవలందించారు.

పల్స్ పోలియో సిబ్బందికి సుమన్ మెడికల్ ఆధ్వర్యంలో బిర్యానీ ప్యాకెట్ల పంపిణీ.

సూర్యాపేట, జూన్ 30, ప్రభాతవార్త:

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో మంగళవారం సుమన్ మెడికల్ ఆధ్వర్యంలో ఉచితంగా బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ పెండెం వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. అనంతరం యామ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది సేవలు అమూల్యమైనవని అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సేవలందిస్తున్న సిబ్బందికి ఉచితంగా బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓలు డాక్టర్ జనార్ధన్, డాక్టర్ ఉపేందర్ నాయక్, డాక్టర్ గీతవాణి, డాక్టర్ సంధ్య, సూర్యాపేట పట్టణ ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముశం హరిప్రసాద్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి గుండా శ్రీనివాస్, ఆరోగ్య మిత్ర రమణ, నర్సింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల పైసలేవి..?

ఓటిపిలు చెప్పిన ఖాతాలో జమకానీ డబ్బులు

నెల రోజులుగా రైతుల నిరీక్షణ

అధికారుల చుట్టూ ప్రదక్షిణలుపట్టించుకోని ప్రభుత్వం, అధికారులు

రేపుమాపు దాట వేస్తున్న వైనం

అందోళనలో అన్నదాతలు

జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న రైతులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

వరి పంట పండించేందుకు కష్టపడుతున్న రైతన్నకు చేతికచ్చిన ధాన్యం విక్రయించేందుకు ఎంత కంటే ఎక్కువ కష్టాలు పడాల్సిన దుస్థితి దాపురించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయాలు చేపట్టాలని గొప్పలు చెప్పే అధికారులు, విక్రయించే సమయంలో రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించక పోగా కొనుగోళ్ల విషయంలో పలు కొరీలు పెడుతున్నారు. అందులో భాగంగా ధాన్యం విక్రయించి నెల రోజులు గడిచిన ఓటిపి చెప్పిన రైతులకు ఖాతాల్లో నగదు జమకానీ వైనం కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, వట్టిమల్ల, మామిడిపల్లి, వేంక్రటావుపేట, మల్కపేటతో పాటు పలు గ్రామాలలో నెలకొంది. రైతులు ఓటిపి చెప్పిన డబ్బులు జమకాలేదని అధికారుల చుట్టూ తిరిగితే రేపు మాపంటూ మాటాదాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే వడ్ల కుంభ కోణం ద్వారా డబ్బులు వేయడం మరిచారా, లేదా సాంకేతిక సమస్య తెలెత్తిందా అంటూ రైతులు దిగాలు చెందుతున్నారు. నిజామాబాద్ గ్రామంలో కోనరావుపేట సింగిల్ విండో అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాదాపు 20 మంది రైతులు ధాన్యం విక్రయించారు. విక్రయించిన ధాన్యాన్ని అపారెల్ పార్క్, రైస్ మిల్లులకు లారీలు, వ్యాన్‌ల ద్వారా ధాన్యం తరలించారు. ఈ క్రమంలో ట్రక్ షిట్‌లు తెచ్చిన బుక్‌కీపర్లు సదరు రైతుల డబ్బులను ఖాతాలో జమచేసేందుకు ఓటిపిలను చెప్పించారు. ఓటిపి చెప్పి నెల రోజులైన ధాన్యం డబ్బులు జమకాక పోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. వడ్ల పైసలు వస్తేనే పంట పెట్టుబడి, ఇతరత్ర ఖర్చుల కోసం వినియోగించుకోవాలని ఆశపడ్డ రైతులకు ఏమిచేయలో తోచడం లేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై దుక్కి దున్నేందుకు, ఎరువులు, విత్తనాలు కొనేందుకు ఉపయోగపడే వడ్ల పైసలు చేతికి అందకపోవడంతో వడ్డీ వ్యాపారులకు అప్పుల కోసం పరుగెడుతున్నారు. అలాగే సెంటర్ నిర్వహకులు లారీలలో వడ్లను తరలించి తరుగు పేరిట రైతులను దండుకున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి. నిజామాబాద్ గ్రామంలో బుక్ కీపర్ లారీలో 777బస్తాలకు గాను 310.80క్వింటాళ్ల బస్తాలకు తరలించి 4క్వింటాళ్ల తరుగు చూపించి 306.80 చూపించారు. ఇదే లారీని వేబ్రిడ్జిలో తూకం వేయగా 319.80 క్వింటాళ్లు వచ్చింది. అయితే ఇందులో 9క్వింటాళ్ల ధాన్యం ఎక్కువగా వచ్చినప్పటికీ తరుగు పేరిట సెంటర్‌లోనే 4 క్వింటాళ్లు రైతులపై బుక్‌కీపర్ తరుగు తీయడం ఏమిటాని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన వడ్ల పైసలు ఖాతాలో జమచేసి ఖరీఫ్ సాగుకు సహకరించాలని రైతులు జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్‌ను కోరుతున్నారు. ఓటిపి చెప్పి నెలకెక్కువైతుంది తాడు మహేష్, రైతు, వేంకట్రావుపేనెల రోజులకు పైగా వడ్లు అమ్ముకున్న ఇప్పటివరకు ఖాతాలో పైసలు ఏస్తులేరు. సెంటర్ నిర్వహకుడు ఓటిపి చెప్పమని అడిగిన వెంటనే చెప్పినప్పటికీ బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు రాలేదు. అప్పులు చేసి పండించిన పంట అమ్ముకుని వచ్చిన పైసలతో ఈ ఖరీఫ్‌లో పెట్టుబడి పెట్టేందుకు ఉపయోగపడుతుందంటే అధికారులు స్పందించడం లేదు. కలెక్టర్ స్పందించి ధాన్యం పైసలు ఇప్పించాలి.



ఘనంగా పోలీస్ అధికారుల పదవీ విరమణ

ముఖ్య అతిథిగా హాజరైన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలు అందించి మంగళవారం పదవీ విరమణ పొందిన ఏడుగురు (7) పోలీస్ అధికారుల సన్మాన కార్యక్రమం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ చేసిన అధికారులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సమాజ రక్షణలో పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, తమ జీవితంలో అత్యధిక



భాగాన్ని ప్రజల శాంతిభద్రతల కోసం కేటాయించి విజయవంతంగా పదవీ విరమణ సాధించడం అభినందనీయమని కొనియాడారు. విధినిర్వహణలో వారు చూపిన ప్రతిభ, క్రమశిక్షణ యువ పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షి ంచారు.

పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్పెక్టర్లు
మహమ్మద్ ఇర్షాద్ ,
బుర్ర ఎల్లయ్య గౌడ్ ,
మొగురం సుధాకర్ ,
బి. అంజయ్య , హెడ్ కానిస్టేబుళ్లు
జి. వెంకటస్వామి ,తోట మల్లయ్య ,
జి. ఉపేందర్ లు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ,రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది , పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియను వేగవంతం చేయండి..

కుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25 నుండి ప్రారంభమైన సర్ ప్రక్రియను బిఎల్‌వోలు మరింత వేగవంతం చేయాలని క్రమతప్పకుండా విధిగా బూత్‌లెవల్ ఏజెంట్లు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ కుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్‌బాబులు మంగళవారం జమ్మికుంటలో జరిగిన కార్యక్రమంలో బిఎల్‌వోలకు, కాంగ్రెస్ పార్టీ క్రియశీలక నేతలకు దిశనిర్దేశం చేసారు. ప్రతి బూత్‌కు సంబంధించి ఒక్క ఓటర్ ఎక్కడ ఓటు హక్కు కోల్పోకుండా ఓటు నమోదు ప్రక్రియలో ఇంటి యజమానులు పాల్గొనే విధంగా శ్రద్ధ వహించాలని వారు సూచించారు. బూత్ లెవల్ అధికారులు వచ్చినప్పుడు ఓటర్లకు అనుమానాలు ఉంటే బాధ్యతగా భావించి వారికి నివృత్తి చేయడానికి బిఎల్‌వోలు కృషి చేయాలని వారన్నారు. ఓట్ల సమగ్ర సవరణలో ప్రతి వ్యక్తి బాధ్యతగా, జాగ్రత్తగా వ్యవహరించాలని నరేందర్ రెడ్డి, ప్రణవ్‌బాబులు విజ్ఞప్తి చేసారు. జమ్మికుంట పట్టణంలోని 4,5,19,27,28, 30వార్డులలోని బూత్ కోఆర్డినేటర్లు, బూత్ లెవల్ ఏజెంట్లతో ఓటు సమగ్ర సవరణ (సర్) కార్యక్రమ సరళిని నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వార్డులలో తిరుగుతున్న సమయంలో ఓటర్లు పలు ప్రశ్నలు వేయగా, వాటికి బూత్ లెవల్ అధికారులతో మాట్లాడి అనుమానాలను నివృత్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి, ప్రణవ్‌బాబులు మాట్లాడుతూ ప్రతి 10బూత్‌లకు ఒకరితో జమ్మికుంట పట్టణానికి నలుగురు కోఆర్డినేటర్‌లను నియమించడం జరిగిందన్నారు. వారు నిరంతరం ఏజెంట్లతో సమన్వయం చేస్తూ వేగవంతం చేయాలని సూచించారు. ఈ నియోజకవర్గంలో ఉన్న శాసనసభ్యుడు కాంట్రివర్సిలకు తప్ప.. ప్రజలకు చేసింది.. ఏమిలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను విమర్శించే ముందు 10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఏం చేసారో.. ఆత్మవిమర్శ చేసుకోవాలని నరేందర్ రెడ్డి, ప్రణవ్‌బాబులు తీవ్రంగా దుయ్యబట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో లక్షకోట్లు దోచుకుని కుళేశ్వరంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని వారు అన్నారు. తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుని ప్రజలకు అన్యాయం చేసారని వారు తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తూ పేదల ప్రభుత్వంగా ముందుకు దూసుకుపోతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, బొంగోని వీరన్న, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు చంద రాజు, యాట్ల సునీత, శ్రీపతి నరేష్, మహ్మద్ సజ్జద్, పొనగంటి రవీందర్‌లతో పాటు వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.



హోంగార్డులపై వేధింపులు ఆపాలి..

అన్యాయ బదిలీలను వెంటనే రద్దు చేయాలి....

డీజీపీకి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు సేవలందిస్తున్న హోంగార్డులను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ డీజీపీ వెంటనే జోక్యం చేసుకుని హోంగార్డుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి న్యాయం చేయాలని మంగళవారం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 16 వేల మంది, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 1,100 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. స్వల్ప వేతనంతో కుటుంబాలను పోషిస్తున్న హోంగార్డులను వందల కిలోమీటర్ల దూరాలకు బదిలీ చేయడం వల్ల వారు తీవ్ర ఆర్థిక, కుటుంబ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హుజూరాబాద్, వేములవాడ, మంథని, సిరిసిల్ల తదితర ప్రాంతాల మధ్య హోంగార్డులను తరచూ బదిలీ చేయడం వల్ల వారి జీవనం భారంగా మారిందన్నారు. నెలకు సుమారు రూ.30 వేల వేతనం పొందే హోంగార్డులు ప్రతిరోజూ దూరప్రాంతాలకు ప్రయాణించడం సాధ్యంకాదని పేర్కొన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి ఈ బదిలీలను వెంటనే పునఃసమీక్షి ంచాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో హోంగార్డుల నుంచి అక్రమ వసూళ్లు జరిగినట్లు అసెంబ్లీ సాక్షి గా ప్రస్తావించిన విషయాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గుర్తు చేశారు. ఆ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం కొంతమంది హోంగార్డులను ప్రతిపక్ష నాయకులను కలిశారనే పేరుతో బెదిరించడం, వారి వివరాలు సేకరించాలని ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని విమర్శించారు. హోంగార్డులను వీలైనంత వరకు వారి సొంత జిల్లాల్లో లేదా కొత్త జిల్లా పరిధిలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, అన్యాయ బదిలీలను వెంటనే రద్దు చేసి హోంగార్డులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డీజీపీని కోరారు.



నూతన వధువు ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన వేల్పుల జీవరత్నం కుమార్తె అనూషకు ఇటీవల వివాహం జరుగగా,తన నాయకుల ద్వారా సమాచారమందుకొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు చేరుకొని నూతన వధువును ఆశీర్వదించారు.ఆయన వెంట గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్, వార్డు సభ్యులు,బి ఆర్ ఎస్ నేతలు,గ్రామస్థులు ఉన్నారు.



ప్రత్యేక ఓటరు జాబితా సవరణను వేగవంతం చేయాలి

రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త:





భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారులకు, ఇంచార్జ్‌లకు సూచించారు. మంగళవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివిజన్, గ్రామాల ఎస్ఐఆర్ ఇంచార్జ్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కార్యక్రమం పురోగతిని ఆయన సమీక్షించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి డివిజన్‌లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత ఉన్న ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదై ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కొత్తగా అర్హత పొందిన యువత, చిరునామా మారిన వారు, పేర్లు లేదా ఇతర వివరాల్లో సవరణలు అవసరమైన వారు ఎవరూ మిగిలిపోకుండా ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపట్టాలని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలకు అవసరమైన సూచనలు అందించాలని, ఓటరు నమోదుకు అవసరమైన ప్రక్రియను సులభంగా అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు.ఎస్ఐఆర్ కార్యక్రమం కేవలం అధికారిక ప్రక్రియగా కాకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ధ్రువపత్రాల సేకరణలో వారికి సహకరించాలని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరిగా నివసించే వారు వంటి వర్గాలకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారి ఓటరు నమోదు ప్రక్రియ సులభంగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు.కార్యక్రమం అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం చోటుచేసుకోకుండా అధికారులు, ఇంచార్జ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి డివిజన్, గ్రామంలో జరుగుతున్న పురోగతిని రోజువారీగా సమీక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజల్లో అపోహలు లేకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కూడా చెప్పారు.సమావేశంలో డివిజన్, గ్రామాల ఇంచార్జ్‌లు తమ పరిధిలో ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇంటింటి సర్వే పురోగతి, కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, తొలగింపులకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమం అమలులో ఎదురవుతున్న సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రతి ప్రాంతంలో లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, డివిజన్, గ్రామాల ఎస్ఐఆర్ ఇంచార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూలై 2న ఉప్పల్ బగాయత్‌లో భూ పోరాటం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసమే జూలై 2న ఉప్పల్ బగాయత్‌లో భూ పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా బాధ్యుడు సలేంద్ర కొమురయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న చలో ఉప్పల్ బగాయత్ కార్యక్రమానికి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా బాధ్యుడు సలేంద్ర కొమురయ్య యాదవ్ కోరారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితక్క నాయకత్వంలో ఉద్యమకారులకు 250 గజాల స్థలం, నెలకు 25 వేల రూపాయల పెన్షన్, గుర్తింపు కార్డులు, వివిధ సంక్షేమ పథకాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ భూ పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా బాధ్యుడు సలేంద్ర కొమురయ్య యాదవ్ వివరించారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గత తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూ పంపిణీ పోరాటాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున ఉప్పల్ బగాయత్‌కు తరలిరావాలని తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా బాధ్యుడు సలేంద్ర కొమురయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొంగోని శంకరయ్య గౌడ్, మల్యాల కరుణాకర్, బొంకూరి సుభాష్, దేవనంది లక్ష్మయ్య, సీహెచ్ హనుమాన్లు, కల్వల రవీందర్, గంధం శంకరయ్య పాల్గొన్నారు.

అతివేగానికి అడ్డుకట్ట.. సుల్తానాబాద్ పోలీసుల సరికొత్త ఆలోచన



సుల్తానాబాద్,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సుల్తానాబాద్ పోలీసులు వినూత్న చర్యలు చేపట్టారు. సీఐ రంజిత్‌రావు, ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే నారాయణపూర్ క్రాస్‌రోడ్డు, ఎస్ఆర్ఎస్పీ కెనాల్ సమీపంలోని కాట్నపల్లి వద్ద 3డీ రేడియం పోలీస్ ఇన్నోవా వాహనాల నమూనాలను ఏర్పాటు చేశారు.దూరం నుంచే వీటిని గమనించిన వాహనదారులు అక్కడ పోలీసులు ఉన్నారనే భావనతో వేగాన్ని తగ్గిస్తూ జాగ్రత్తగా ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రేడియం ప్రతిఫలనం కారణంగా నమూనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ చర్యతో అతివేగం తగ్గి ప్రమాదాలు తగ్గే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దని సూచించారు. “అతివేగం వద్దు.. ప్రాణం ముద్దు“ అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ప్రజల భద్రతే తమ లక్ష్యమని తెలిపారు.

ఆరోగ్యంగా ఉంటేనే లక్ష్యసాధన సాధ్యం

గోదావరిఖని, ప్రభాతవార్త: ..



... విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని రామగుండం మండల విద్యాధికారి (ఎంఈవో) జింక మల్లేష్, సీడీపీఓ అలేఖ్య పటేల్ సూచించారు. మంగళవారం రామగుండంలోని తబితా ఆశ్రమంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి సహకారంతో మాదిరెడ్డి ఇందుమతి-భాస్కర్‌రావు చారిటబుల్ ట్రస్ట్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మాదిరెడ్డి భాస్కర్‌రావు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోగలరని అన్నారు. నేటి చిన్నారులే రేపటి మేధావులు, దేశ భవిష్యత్తుకు వారే బలమని పేర్కొన్నారు. విద్యతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మెడికవర్ ఆస్పత్రి సహకారంతో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ, మాదిరెడ్డి ఇందుమతి-భాస్కర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శేషు, నాగేశ్వరరావు, నాగరాజు, లీలా, వంశీ, కావ్యల సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరం అభినందనీయమని ముఖ్య అతిథులు కొనియాడారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ మాట్లాడుతూ, నిరుపేదలు, అనాథలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిబిరానికి విశేష స్పందన లభించిందని, చిన్నారులతో పాటు పలువురు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారని చెప్పారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన మందులు, పోషకాహార పానీయాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు వివరించారు.మెడికవర్ ఆస్పత్రి ప్రతినిధులు మాట్లాడుతూ, నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం తమ సంస్థ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, కంటి సమస్యలు, ఈసీజీ తదితర పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆస్పత్రి హెడ్ గుర్రం కిరణ్ ఆదేశాల మేరకు హెల్త్ క్యాంప్ అసోసియేట్ కె. రఘు, వైద్యుడు డాక్టర్ ప్రవీణ్, వైద్య బృందం, డీసీపీఓ జితేందర్, కనుకరాజ్, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ శివకీర్తి, స్వప్న, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులు వై. లెనిన్, శ్రీనివాస్, గౌస్, ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్, విమల తదితరులు పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు అంతర పంటల సాగు చేపట్టాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటల సాగు చేపట్టాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ సూచించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని ఆయిల్‌పామ్ రైతులు ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వాతావరణ మార్పులు మరియు ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఖరీఫ్‌లో వర్షపాతం సాధారణ స్థాయికి తగ్గే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నట్లు జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు కేవలం వర్షాలపై ఆధారపడకుండా, ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందడంతో పాటు వ్యవసాయంలో ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ నాటిన తొలి 3 సంవత్సరాల వరకు మొక్కల మధ్య ఖాళీ స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని కూరగాయల పంటలు, బంతి, చామంతి వంటి పూల పంటలు, పసుపు, అరటి, బొప్పాయి, అల్లం వంటి ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు తక్కువ కాలంలోనే ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ విధానం భూమి సారాన్ని మెరుగుపరచడంతో పాటు కలుపు మొక్కల నియంత్రణకు, నేలలో తేమ నిల్వ ఉండేందుకు, కుటుంబ పోషకాహార భద్రతకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. 202627 ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన శాఖ రైతులకు పలు ప్రభుత్వ పథకాల ద్వారా విస్తృతంగా ప్రోత్సాహకాలు అందజేస్తోందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ తెలిపారు. సమగ్ర ఉద్యానవన అభివృద్ధి మిషన్ పథకం కింద కూరగాయల సాగుకు నాణ్యమైన మొక్కలను ఉచితంగా అందించడంతో పాటు మల్చింగ్ షీట్లపై సబ్సిడీ, అరటి, బొప్పాయి, పసుపు వంటి ఉద్యాన పంటల సాగుకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. అలాగే జాతీయ తినే నూనెల మిషన్ ఆయిల్ పామ్ పథకం కింద ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు సబ్సిడీ, మొక్కల సరఫరా, నిర్వహణ సహాయం అందించబడుతోందన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ప్రతి మొక్కకు ఎక్కువ పంట పథకం ద్వారా డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు సబ్సిడీ కల్పించడం ద్వారా నీటిని 4060 శాతం వరకు ఆదా చేయడంతో పాటు ఎరువుల వినియోగ సామర్థం పెరిగి పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. వాతావరణ అనిశ్చిత పరిస్థితుల్లో రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా ఆయిల్‌పామ్‌తో పాటు అంతర పంటలను సాగు చేయడం ద్వారా నెలవారీ నగదు ప్రవాహం పొందవచ్చని, దీర్ఘకాలంలో ఆయిల్‌పామ్ స్థిరమైన ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని పేర్కొన్నారు. అందువల్ల పెద్దపల్లి జిల్లాలోని రైతులందరూ ఉద్యాన శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని పంటల వైవిధ్యీకరణను చేపట్టి తమ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు.

రెవెన్యూ అక్రమాలకు మీ సేవ కేంద్రాలే నిలయాలు.!

భూ పట్టా వివాదం తర్వాత అనేక అనుమానాలు

మంథని ప్రభాతవార్త:

మంథని ప్రాంతంలో వెలుగులోకి వచ్చిన విరాసత్ పట్టా వివాదం నేపథ్యంలో రెవెన్యూ శాఖతో పాటు కొన్ని మీ సేవ కేంద్రాల పనితీరుపైనా ప్రశ్నలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జీవించి ఉన్న వ్యక్తి పేరిట విరాసత్ పట్టా నమోదు జరిగి, అనంతరం భూమి విక్రయం జరిగిన ఘటనతో దరఖాస్తుల స్వీకరణ, పత్రాల అప్లోడింగ్, ధ్రువీకరణ ప్రక్రియలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు, న్యాయవర్గాలు కోరుతున్నాయి. రెవెన్యూ, పౌర సేవలకు సంబంధించిన ఎక్కువశాతం దరఖాస్తులు మీ సేవ కేంద్రాల ద్వారానే సమర్పించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారులు సమర్పించే పత్రాల ప్రామాణికతను ఏ స్థాయిలో పరిశీలిస్తున్నారు? అనుమానాస్పద పత్రాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారా? అనే ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి. స్థానికుల అభిప్రాయం ప్రకారం, కొన్ని మీ సేవ కేంద్రాల్లో అవసరమైన ఆధార పత్రాలు పూర్తిగా లేకపోయినా



దరఖాస్తులు అప్లోడ్ అవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, వారసత్వ దరఖాస్తులు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇతర రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తుల విషయంలో నిబంధనలు పూర్తిగా పాటిస్తున్నారా అనే అంశంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన భూ పట్టా వ్యవహారంలో దరఖాస్తు స్వీకరణ నుంచి విరాసత్ నమోదు వరకు అనేక దశలు దాటిన నేపథ్యంలో, మీ సేవ కేంద్రం ద్వారా సమర్పించిన పత్రాలపై ఎంత మేరకు ప్రాథమిక పరిశీలన జరిగింది? రెవెన్యూ శాఖకు పంపిన సమాచారం పూర్తిగా ధ్రువీకరించబడిందా? అనే అంశాలు కూడా దర్యాప్తులో తేలాల్సి ఉంది.దర్యాప్తులో పరిశీలించాల్సిన అంశాలు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు ఏ ఆధారాలతో స్వీకరించబడుతున్నాయ్ అప్లోడ్ చేసే పత్రాల ప్రామాణికత ఎలా నిర్ధారించబడుతోంది? అనుమానాస్పద పత్రాలను గుర్తించే వ్యవస్థ ఉందా దరఖాస్తు అప్లోడ్ చేసిన ఆపరేటర్ బాధ్యత ఏమిటి? రెవెన్యూ శాఖకు పంపే సమాచారంపై ఎలాంటి తనిఖీ జరుగుతోంది?అవసరమైతే సంబంధిత దరఖాస్తుల డిజిటల్ లాగ్‌లు, సీసీటీవీ రికార్డులు పరిశీలిస్తున్నారా? నిపుణుల అభిప్రాయం ప్రకారం, డిజిటల్ పౌర సేవలు విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో మీ సేవ కేంద్రాలపై కాలానుగుణ ఆడిట్, సాంకేతిక తనిఖీలు, బాధ్యతల నిర్ధారణ, నిబంధనల అమలుపై కఠిన పర్యవేక్షణ అవసరం అని సూచిస్తున్నారు. మంథని ఘటన నేపథ్యంలో రెవెన్యూ శాఖ, మీ సేవ కేంద్రాలు, నోటరీ ప్రక్రియ, పత్రాల ధ్రువీకరణ, విరాసత్ నమోదు విధానంపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఏదైనా చట్టవిరుద్ధ చర్యలు జరిగినట్లు తేలితే సంబంధిత బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, న్యాయవర్గాలు, స్థానిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ పాలకవర్గం తీర్మానం

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ పాలకవర్గం చేసింది. మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంథని పురపాలక సంఘము పరిధిలో వర్షాకాలం దృష్ట్యా రోడ్లపై నిలిచిన నీరు యూజీడీ చాంబర్ లోనికి వెళ్ళుటకు హోల్స్ వేపించుట, చెడిపోయిన చాంబర్ లను మరమ్మత్తులు చేసే విధంగా తీర్మానం చేశారని తెలిపారు. మంథని పురపాలక సంఘము పరిధిలో ఉండబడిన వాటర్ ట్యాంకుల నిచ్చెనలు



చెడిపోయినందున అట్టి వాటిని మరమ్మత్తులు చేపించుటకు, పురపాలక సంఘము పరిధిలోని తాత్కాలిక కూరగాయల మార్కెట్ వద్ద ఉండబడిన కల్వర్ట్ కూలి పోయినందున అట్టి కల్వర్టును మరమ్మత్తులు చేపించుటకు తీర్మానం చేసినట్లు అని తెలిపారు. 9, 1, 13వ వార్డులో గల 2 ట్రాన్స్ ఫార్మర్స్ ను ప్రస్తుతము ఉండబడిన ప్రదేశము 3నుండి వేరే ప్రదేశమునకు తరలించే విధంగా వివిధ వార్డులలో ఉండబడిన (13) కరెంట్ పోల్స్ తరలించుటకు సభ్యులు తీర్మానం చేసినట్లు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి రమేష్ బాబు , పోతరబోయిన శ్రీలత క్రాంతి,జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

రామగిరి ప్రభాతవా ర్త

ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని నాగ పెళ్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ అన్నారు. మంగళవారం నాగ పెళ్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ దివ్య తమ ఇద్దరు పిల్లల్ని చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల మెరుగైన సౌకర్యాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన ఉచిత పాఠ్య పుస్తకాలు, భోజన వసతి సౌకర్యాలు, ఆధునిక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని పిల్లల ప్రతిభను వెలికి తీసే ఎన్నో అవకాశాలు ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు విశ్వాసం కుదిరేలా మాటలతో చెప్పడం కాకుండా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చేతలతో మార్పుకు శ్రీకారం చుట్టి సర్పంచ్ దివ్య సుధాకర్ పలువురికి ఆదర్శంగా నిలిచారు. పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్య వ్యవస్థ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు.

సింగరేణి అధికారికి ఆత్మీయ సన్మానం

రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్ జి 3 జి.ఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన ఓసిపి2 ఉపరితల గని మేనేజర్ కె.వెంకట రామారావు ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనుల, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానిం చారు. కె.వెంకట రామారావు సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమ న్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం.రామ్మో హన్, ఏరియా ఇంజినీర్లు ఎ.ఉదయభాస్కర్, వి.దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, సి.జె.సురేఖ, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, షబ్బీరుద్దీన్, ఆసిఫ్ యాసిన్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు చంద్ర శేఖర్, జ్ఞానసంబంధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓడేడులో పౌర హక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ దళితుల పట్ల ఎవరూ వివక్ష చూపవద్దని అన్నారు. రెండు గ్లాసుల విధానానికి స్వస్తి పలకాలని, గ్రామంలోని ప్రజలంతా సమానత్వంతో జీవించాలని సూచించారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులున్నారు.

మెడికల్ ఆఫీసర్ పోస్టు భర్తీకి ఇంటర్వ్యూ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అడిక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ (ఏటీఎఫ్) కార్యక్రమం కింద ఖాళీగా ఉన్న ఒక మెడికల్ ఆఫీసర్ పోస్టును కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు సింగ్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం వాక్‌ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంబీబీఎస్ ఉత్తీర్ణులై ఉండటంతో పాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లేదా నేషనల్ మెడికల్ కమిషన్‌లో చెల్లుబాటయ్యే రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 1న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండంలో జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు విద్యార్హతల ధ్రువపత్రాలు, మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌తో పాటు ఇతర సంబంధిత ఒరిజినల్ పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. నియామక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సంప్రదించాలని డాక్టర్ హిమబిందు సింగ్ కోరారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వా

మ్తండలంలోని కూనారం గ్రామానికి చెందిన రెబెల్లి నరసింహస్వామ మాజీ మేనేజర్, హైదరాబాద్ నివాసి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనారం విద్యార్థులకు తన సొంత ఖర్చులతో మంగళవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, సమాజ సేవలో ఆదర్శంగా ఉంటానని అన్నారు విద్యార్థులకు బ్యాగులు అందించిన నరసింహ స్వామికి విద్యార్థుల తరఫున పాఠశాల ఉపాధ్యాయునికి ఉపాధ్యాయ తరఫున మండల విద్యాధికారి సిరిమల మహేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజయ్య , పాలకవర్గం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

రైతు వేదికలలో వీక్షించిన అధికారులు,రైతులు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని ఓదెల, గుండ్లపల్లి,పొత్కపల్లి, కొలనూర్,గుంపుల రైతు వేదికలలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సభను వీక్షిస్తున్న అధికారులు రైతులు మంగళవారం శిల్ప కళా వేదిక హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేశారు. ప్రజా ప్రభుత్వం సుమారు 9 వేల కోట్ల రూపాయలు 9 రోజుల్లో రైతు ఖాతాలో జమ చేయనున్నారు ఈ సందర్భంగా ఓదెల మండలం లోని రైతు వేదికల్లో అధికారులు, రైతులు, నాయకులు పాల్గొని రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్న దృశ్యాన్ని దృశ్యశ్రవణ మాధ్యమం వీక్షించారు ఓదెల రైతు వేదిక లో పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏడిఏ శ్రీనాథ్ మండల వ్యవసాయ అధికారి భాస్కర్, కొమిర సర్పంచ్ గోలి లింగారెడ్డి, ఏఈఓ హరీష్, రైతులు పాల్గొన్నారు అలాగే మండలంలోని వివిధ రైతు వేదికలలో ఆయా గ్రామాల సర్పంచులతోపాటు అధికారులు ప్రజా ప్రతినిధులు ఏఈఓ లు రైతులు పాల్గొన్నారు

లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

మంథని ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని 2026-27 సంవత్సరానికి సంబంధించిన 47వ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం మంథనిలోని ఎంఎంఆర్ బ్యాంకెట్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా మాజీ గవర్నర్ (పి డి జి) డాక్టర్ ఆర్. విజయ ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా వ్యవహరించి నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడిగా లయన్ మేడగోని వెంకటేష్, కార్యదర్శిగా లయన్ ముస్కుల లోకేందర్ రెడ్డి, కోశాధికారిగా లయన్ మండల మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెండ్రు సుమంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కేబినెట్ కార్యదర్శి లయన్ వొల్లాల కృష్ణహరి, జిల్లా కేబినెట్ ట్రెజరర్ లయన్ కొల్లూరి ఆనందం, రీజియన్ చైర్‌పర్సన్లు లయన్ రేకులపల్లి శాంక, లయన్ కావేటి రాజగోపాల్, జోన్ చైర్‌పర్సన్లు లయన్ సదుల వెంకటేశ్వర్లు, లయన్ వెల్పుల రమేష్, లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు అతిథులుగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మేడగోని వెంకటేష్ మాట్లాడుతూ సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తూ విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. సభ్యుల సహకారంతో క్లబ్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు.

మామను గదిలో నిర్భందించిన కోడలు

-నర్సంపేటలో ఓ వైద్యురాలి నిర్వాహకం

నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త

తండ్రి లాగా ఆలన పాలన చూసుకోవాల్సిన ఓ కోడలు తన మామను కనికరం లేకుండా గదిలో బందించి తాలం వేసిన సంఘటన మంగళవారం నర్సంపేటలో చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణానికి చెందిన మోతె నవత అనే ప్రభుత్వ వైద్యురాలు పట్టణంలోని వరంగల్ రోడ్డులో జనని నర్సింగ్‌హోమ్ నిర్వహిస్తుంది. ఆమె తన మామ అయిన మోతె రంగారెడ్డిని మంగళవారం ఉదయం 9గంటలకు గదిలో నిర్భందించింది. 3గంటల అనంతరం ఊపిరి ఆడక ఆందోళన చెందిన రంగారెడ్డి కిటికిని పగలగొట్టి అందులో నుంచి రక్షించమంటూ అరవడంతో భయటి వ్యక్తులు చూసి 100కు డాయల్ చేశారు. దీంతో ఈ విషయం రంగారెడ్డి బందువులకు తెలియడంతో అటు పోలీసులు,





ఇటు బందువులు వచ్చి నిర్భందించిన గది వద్దకు వచ్చి తాళాన్ని పగలగొట్టి రంగారెడ్డిని బయటికి తీశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి తమ కోడలుతో ఆర్థిక లావాదేవీల విషయమై మనస్పర్దలు



ఉన్నాయని తన కొడుకును ఇంటి నుంచి వెళ్లగొట్టి తనను మానసికంగా వేదిస్తుందన్నారు. మంగళవారం ఉదయం 9గంటలకు తన వద్ద ఉన్న సెల్‌ఫోన్ లాక్కొని తన అనుచరులతో గదిలో నిర్భందించి తాలం వేసిందన్నారు. ఇట్టి విషయమై పోలీసులు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించడంతో రంగారెడ్డి తన బందువులతో వెళ్లి పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ప్రధాన రహదారిపై నర్సింగ్ హోమ్ ముందు ప్రజలు గుమికూడి వైద్యురాలు చేసిన నిర్వాహకాన్ని చూసి ముక్కున వేలేసుకున్నారు.

మట్టి మాఫియాకు బిఆర్ఎస్ నేత మృతి

-కాంట్రాక్టర్‌గా అవతారమెత్తిన ఎమ్మెల్యే దొంతి
-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నెక్కొండ, జూన్ 30, ప్రభాతవార్త

నెక్కొండ మండలం అప్పలావుపేట గ్రామ శివారులో మట్టి రవాణా చేస్తున్న టిప్పర్ ఢీకొనడంతో వెంకటాపురం గ్రామానికి చెందిన సొల్లేటి సునీల్ (40) మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. మృతుడి కుటుంబ సభ్యులు మృతదేహంతో రోడ్డుపై ధర్నా చేపట్టి









న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానికుల వివరాల ప్రకారం, సునీల్ గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉండగా, భవ్యశ్రీ పదో తరగతి, భావన ఎనిమిదో తరగతి చదువుతున్నారు. మంగళవారం ఉదయం కుమార్తెలను మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో దింపి ద్విచక్రవాహనంపై ఇంటికి తిరిగి వెళ్తుండగా అప్పలావుపేట శివారులో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల కోసం మట్టి తరలిస్తున్న టిప్పర్ వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, నెక్కొండ మండలం అప్పలావుపేట పరిసర ప్రాంతాల్లో గత కొన్ని నెలలుగా చెరువు మట్టి తవ్వకాల పేరుతో అక్రమ మట్టి దందా కొనసాగుతోందని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సునీల్ మృతి అత్యంత విషాదకరమని పేర్కొన్న ఆయన, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మట్టి తవ్వకాల విషయంలో ఎన్ని ప్రాంతాలకు అనుమతులు మంజూరు చేశారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. అధికార పార్టీ నాయకులు అక్రమ మట్టి దందాకు పాల్పడుతున్నారని, దీనికి కొంతమంది అధికారులు సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. నెక్కొండ మండలంలో పరిపాలన గాడి తప్పిందని, అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులను శాంతింపజేసే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినకపోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి



ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. మృతుడు సునీల్ కుమార్తెల విద్యాభ్యాసం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో వారి ఉన్నత విద్య కోసం అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

ముత్తారం, ప్రభాతవార్త:

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ముత్తారం ఎస్ ఐ రవికుమార్ హెచ్చరించారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పరిధిలోని మానేరు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్నట్లు తెలిపారు. సోమవారం రాత్రి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మానేరు వాగు నుండి ట్రాక్టర్ లో ఇసుకను తరలిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. అందిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి ఇసుక ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. వాహనంపై చట్టప్రకారం కేసు నమోదు చేశామని, అక్రమ ఇసుక రవాణాదారులపై నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రైతు భరోసా నిధుల విడుదల



జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పెట్టుబడి పథకం కింద రైతు భరోసా నిధులను హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుభరోసా నిధులు విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు వ్యవసాయ పనుల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలనే ఉద్దేశంతో రైతుభరోసా పథకం కింద ఎకరానికి రూ.,6000/ చొప్పున సంవత్సరానికి 12000/ రూపాయలు రైతుల ఖాతాలో నేరుగా జమ చేయటం జరుగుతుంది.దానిలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం 202627 వానకాలానికి గాను రైతుభరోసా నిధుల 2 ఎకరాల వరకు నిధులు విడుదల అయినట్లు తెలిపారు.అదేవిధంగా రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని వరికి బదులుగా ఆరుతడి పంటలైన పప్పు దినుసుల పంటల వైపు దృష్టి సారించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారిని టీ. ప్రత్యూష,తేలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,వీమలపేట సర్పంచ్ లంక స్వామి,ఉప సర్పంచులు దావు సంపత్ రెడ్డి, తొంటి మధుకర్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మ పోశాలు, గొట్టం హనుమంత రెడ్డి,బొజ్జ శ్రీనివాస్,మంద లక్ష్మణ్,డైరెక్టర్లు కందుకూరి అంజయ్య,పొన్నం రమేష్,సిరికొండ కొమురయ్య,బండి స్వామి, ఏఈఓ కిరణ్మయి,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలపై సర్పంచులకు అవగాహన

మునుగోడు జూన్ 30 (ప్రభాతవార్త)

వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై మండలంలోని పులిపలుపుల రైతు వేదికలో మంగళవారం క్లస్టర్ పరిధిలోని గ్రామ సర్పంచులకు వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు భీమా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్, ఫార్మర్ రిజిస్ట్రేషన్, పంట నమోదు, ఎరువుల బుకింగ్ యాప్‌లు, రాయితీ విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పత్తి కొనుగోలు కేంద్రాలు, అలాగే ఉద్యానవన పంటలైన కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న రాయితీలు, రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ తదితర వ్యవసాయ అనుబంధ శాఖల పథకాల గురించి సర్పంచులకు వివరించారు.ప్రస్తుత వానాకాలం సీజన్‌లో కాటన్ కపాస్ క్రాంతి పథకం ద్వారా రైతులకు పత్తి విత్తనాలను 100 శాతం రాయితీపై అందిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధోటి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని, ముఖ్యంగా రైతులకు సకాలంలో రైతు భరోసా పెట్టుబడి సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.